RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 214 పేజీలు - 08 వెల - 02/- బుధవారం 25 జూన్ 2025



## రైతులే మా ప్రథమ ప్రాధాన్యం

- రైతును రాజు చేయడమే మా లక్ష్యం - వ్యవసాయాన్ని పండగ చేసి చూపిస్తున్నాం - 9 రోజుల్లో 9 వేలకోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ - కెసిఆర్ ఎగ్గొట్టిన 7వేల కోట్లను కూడా జమచేసి చూపాం - సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తామని ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిదే - బనకచర్లకు తలూపిందే కెసిఆర్... దీనిపై అసెంబ్లీలో చర్చకు రావాలి - రైతునేస్తం సభలో సిఎం రేవంత్ రెడ్డి ఉద్వేగపేరిత ప్రసంగం



అక్షర వేదం/హైదరాబాద్,జూన్24:రైతు భరోసా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వ్యవసాయం అంటే.. రైతును రాజును చేయడం అని తెలుసన్నారు. రైతులకు అండగా నిలిచి, వారికి చేదోడువాదోడుగా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. వ్యవసాయాన్ని దండగ అనే స్థాయి నుంచి పండగ చేసేందుకే వైఎస్‌ఆర్ ఆనాడు ఉచిత విద్యుత్ అందించారని చెప్పారు. రైతుల ఆశీర్వాదం వల్లనే చిన్న వయస్సులో సీఎం అయ్యానని, రైతాంగం అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు భరోసా నిధుల పంపిణీ కార్యక్రమం మంగళవారంతో పూర్తయింది. 9 రోజుల్లో 9 వేలకోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేశారు. రైతుభరోసా కార్యక్రమం

మిగతావి 2లో

## కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్

- తమ ఫోన్లు ట్యాప్ చేసినట్లు వాంఙ్మూలం
- నత్తనడకన సాగుతోన్న ట్యాపింగ్ కేసు
- బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్
- బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ఆరోపణ



అక్షర వేదం/హైదరాబాద్,జూన్24: దమ్ము, ధైర్యం లేక తమ ఫోన్లను ట్యాపింగ్ చేశారని ఎంపి ఈటల రాజేందర్ మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో తమ ఫోన్లు ట్యాప్ చేశారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వల్ల రాష్ట్రంలో భాజపా చాలా చోట్ల ఓడిపోయిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు నత్తనడక సాగుతోందని, బిజెపి, కాంగ్రెస్ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని విమర్శించారు. అందుకే ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో వేగం లేదని అన్నారు. ప్రభాకర్ రావు నిబంధనలు అతిక్రమించి మాజీ సిఎం కెసిఆర్ కోసం పని చేశారని ఈటల రాజేందర్ ఆరోపించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు

మిగతావి 2లో



## మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్ ఆరోపణలు

- రాహుల్‌ను చర్చలకు రావాలంటూ ఇసి లేఖ

## కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం

- 9రోజుల్లో 9 వేల కోట్లు రైతు ఖాతాలో జమ
- సన్నధాన్యం రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్
- రూ.22వేల కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



అక్షర వేదం/హైదరాబాద్,జూన్24: కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం.. వ్యవసాయం అంటేనే కాంగ్రెస్ అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రైతు భరోసా కింద పెట్టుబడి సాయం తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. రైతు భరోసా మూలంగా రాష్ట్రంలో సాగు యోగ్యమైన 1.49 కోట్ల ఎకరాలకు 69.70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి 9 వేల కోట్లు వేశామని చెప్పారు. సన్నధాన్యం సాగు చేస్తున్న రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్ రూపంలో ఈరోజు వరకు 1,199 కోట్ల రూపాయలు రైతులకు ప్రజా ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. రైతన్నకు ఊహించని ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి భరోసా ఇచ్చేందుకు రైతు బీమా పథకాన్ని అమలు అమలు

మిగతావి 2లో

## విజయోత్సవాలు కాదు.. రైతులకు క్షమాపణ చెప్పాలి: హరీష్ రావు



అక్షర వేదం/హైదరాబాద్,జూన్24: స్థానిక సంస్థల ఎన్నికల ముందు రైతు భరోసా పేరిట ఆడుతున్న డ్రామాలు ఆపి, 19 నెలల కాలంలో రైతన్నను అరిగోస పెట్టుకున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి,బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఎకరాకు రూ.15,000 చొప్పున ఇస్తామని చెప్పి రూ.12,000కి పరిమితం చేయడం మోసం చేయడమే అని, గత వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టి, యాసంగిలో ఎగ్గొట్టి, ఓట్ల కోసం ఇప్పుడు విజయోత్సవాల పేరిట సంబరాలు జరపడం

మిగతావి 2లో

## ప్రతిష్ఠాత్మకంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు

- రాజకీయాలకు అతీతంగా ఉత్సవాల నిర్వహణ
- భక్తులకు ఇబ్బంది లేకుండా పక్కాగా ఏర్పాట్లు
- అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష
- పటిష్టంగా ఏర్పాట్లు చేయాల మంత్రి పొన్నం సూచన



అక్షర వేదం/హైదరాబాద్,జూన్24: చారిత్రాత్మకమైన ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా అత్యంత వైభవంగా చేసుకుందామని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. నగరంలో ఎంతో వైభవంగా జరిగే సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఉత్సవాలపై ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అమ్మవారి బోనాల ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం పక్షాన ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా స్థానికుల సహకారం

మిగతావి 2లో




## పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో తెలంగాణకు జాతీయ గుర్తింపు..



## సవాళ్లను అధిగమించేందుకు సిద్ధంగా ఉండాలి: సీఎం రేవంత్




అక్షర వేదం/హైదరాబాద్,జూన్24: భవిష్యత్తులో అనేక సవాళ్లు ఎదురుకానున్నందున వాటిని అధిగమించేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. డీలిమిటేషన్ ప్రక్రియ, మహిళా రిజర్వేషన్ల అమలు, జమిలి ఎన్నికల నిర్వహణ వంటి కీలక పరిణామాలు భవిష్యత్తులో చోటుచేసు కోనున్నాయని ఆయన పార్టీ నేతలకు వివరిం చారు. పీసీసీ రాజకీయ వ్యవహారాల

మిగతావి 2లో



## వచ్చే నెల 4న హైదరాబాద్‌కు మల్లిఖార్జున ఖర్గే

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్24:** ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే వచ్చే నెల 4న హైదరాబాద్‌కు రానున్నారు. మంగళవారం జరిగిన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల సమావేశంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించే సభలో ఖర్గే పాల్గొంటారని ఆయన చెప్పారు. ఈ సభను విజయవంతం చేయడానికి పార్టీ నూతన కార్యవర్గం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు. నూతన కార్యవర్గంతో కూడా ఖర్గే సమావేశమవుతారని ఆయన తెలిపారు.

## పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో తెలంగాణకు జాతీయ గుర్తింపు..



**అక్షర వేదం/న్యూఢిల్లీ,జూన్24:** పాస్‌పోర్ట్ దరఖాస్తుదారుల ధృవీకరణలో ఆధునిక సాంకేతికత వినియోగానికి గుర్తింపుగా, తెలంగాణ పోలీసులకి జాతీయ స్థాయి ప్రశంస లభించింది. ఇంటెలిజెన్స్ విభాగం డైరెక్టర్ జనరల్ బి. శివధర్ రెడ్డి, న్యూఢిల్లీలో జరిగిన పాస్‌పోర్ట్ సేవా దివస్ కార్యక్రమంలో రాష్ట్ర పక్షాన ఈ అవార్డును స్వీకరించారు. అవార్డును కేంద్ర విదేశాంగ శాఖ సహాయమంత్రి పబిత్ర మార్గరీటా ప్రదానం చేశారు. తెలంగాణ పోలీసుల రూపొందించిన "వెరిఫాస్ట్" యాప్ దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ వేదికగా గుర్తింపు పొందింది. కేంద్ర విదేశాంగ శాఖ విడుదల చేసిన తాజా జాతీయ గణాంకాల ప్రకారం, తెలంగాణ రాష్ట్రం అత్యంత వేగంగా పాస్‌పోర్ట్ ధృవీకరణ పూర్తి చేసే రాష్ట్రంగా నిలిచింది. చాలా కేసులను కేవలం మూడు నుంచి పది దినాల్లోనే పూర్తి చేస్తోంది.డీజీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ, "పాస్‌పోర్ట్ ధృవీకరణలో తెలంగాణ ఒక 'గోల్డ్ స్టాండర్డ్' స్థాయిని ఏర్పరిచింది. పౌరసేవల అనుభవాన్ని మరింత మెరుగుపరిచే దిశగా మేము నిరంతరం నూతన ఆవిష్కరణలపై పని చేస్తున్నాము," అని తెలిపారు.

## సవాళ్లను అధిగమించేందుకు సిద్ధంగా ఉండాలి: సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

కమిటీ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. త్వరలోనే మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల్లో నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అదేవిధంగా, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికకు పార్టీ శ్రేణులను ఇప్పటి నుంచే సమాయత్తం చేయాలని ఆయన సూచించారు.పార్టీ కోసం నిరంతరం శ్రమించే వారికే సముచిత స్థానం లభిస్తుందని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. "మరోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా పనిచేయాలి. ఇందుకోసం బూత్ స్థాయి నుంచి గ్రామ, మండల స్థాయి వరకు పార్టీ కమిటీలను పటిష్టంగా ఏర్పాటు చేయాలి. పార్టీ కమిటీల్లోని నాయకులు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేయాల్సిందే. పనితీరు కనబరిస్తేనే పదవులు దక్కుతాయి. పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు అండగా నిలిచి, కష్టపడి పనిచేసిన వారికి ఇప్పటికే పదవులు ఇచ్చాం, భవిష్యత్తులో కూడా ప్రాధాన్యత ఉంటుంది" అని రేవంత్ రెడ్డి అన్నారు.నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించుకుని పార్టీ నాయకులు ముందుకు సాగాలని ఆయన హితవు పలికారు. అవసరమైతే తాను కూడా గ్రామాల్లో పర్యటించేందుకు సిద్ధంగా ఉన్నానని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పార్టీ, ప్రభుత్వం మధ్య పూర్తి సమన్వయంతో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని ఆయన పునరుద్ఘాటించారు.

## కౌశిక్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై ముగిసిన విచారణ

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్24:**క్వారీ యజమానిని బెదిరించిన కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ ముగించింది. వరంగల్ కోర్టు ఇప్పటికే బెయిల్ ఇచ్చినట్లు పిటిషనర్ తరఫు న్యాయవాది రమణారావు కోర్టుకు వివరించారు. సుబేదారీ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని 16న కౌశిక్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. 17న విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఆ లోపే 21న కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు.. వరంగల్ జిల్లా కోర్టులో ప్రవేశపెట్టగా.. న్యాయస్థానం రిమాండ్‌ను తిరస్కరించింది. బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో హైకోర్టు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను ముగించింది.

## రైతులే మా ప్రథమ ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

విజయవంతంగా పూర్తయిన సందర్భంగా సచివాలయం ఎదురుగా రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద 'రైతు నేస్తం'కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ఎగ్గొట్టిన రూ. 7 వేల కోట్ల రైతు భరోసా తమ ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. 70 లక్షల మంది రైతుల కళ్ళల్లో సంతోషం చూస్తున్నామని.. రైతుభరోసా కోసం 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు నిధులు రిలీజ్ చేయడం రికార్డ్ అని అన్నారు. 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇచ్చామని.. కోటి 49 లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇచ్చామని అన్నారు. తెలంగాణ చరిత్ర అంతా రైతులదే అని... భూమి చుట్టూనే మన పోరాటాలు, జీవితాలు ముడిపడ్డాయని అన్నారు. రైతులను ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్‌దే అని అన్నారు. మా ప్రజాప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యం రైతులే. రైతుల తర్వాత మహిళలు, యువత మా ప్రాధాన్యం. రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం అని సిఎం అన్నారు.. 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ చేశాం. గత ముఖ్యమంత్రి వరి వేసుకుంటే ఉరి వేసుకోవడమే అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్నవడ్లు పండిస్తే బోనస్ ఇస్తామని చెప్పాం. అంతేకాకుండా 48 గంట్లలో డబ్బు జమ చేశాం. దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రమని గర్వంగా చెప్పుకొంటున్నాం. గత ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.8 లక్షల కోట్లకుపైగా అప్పులు మా నెత్తిన పెట్టి వెళ్లారు. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టడం.. కూలడం కూడా జరిగిపోయింది. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయి? రాష్ట్రం దివాలా తీస్తే వాళ్లంతా ఎలా సంపన్నులయ్యారు? కేసీఆర్ వేలాది ప్రభుత్వ పాఠశాలలు మూత వేయించారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలలు తీసుకువచ్చామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం. మహిళలు సౌర విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు చేపట్టాం. వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్‌పై విద్యుత్‌శాఖతో ఒప్పందం కుదుర్చుకున్నాం. మహిళలకు రూ.21వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చి ఆదుకున్నాం. మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల విక్రయానికి చర్యలు చేపట్టాం. శిల్పారామంలో 150 షాపుల ఏర్పాటుకు స్థలం కేటాయించాం. వెయ్యి బస్సులు కొని ఆర్టీసీకి మహిళలు అ÷–దదెకు ఇచ్చేలా చర్యలు చేపట్టాం. 8 వేల ఐకేపీ కేంద్రాలను మహిళల చేతుల్లో పెట్టాం. పాఠశాలల్లో ఆహార పదార్థాల సరఫరా బాధ్యతను స్వయం సహాయక సంఘాలకు అప్పగించాం. పదేళ్ల భారాస పాలన, 18 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చ పెట్టాలి.' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా?అని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. ' అసెంబ్లీలో చర్చ కోసం స్పీకర్‌కు లేఖ రాయాలి. కేసీఆర్ చెప్పిన తేదీన అసెంబ్లీలో చర్చ చేపట్టే బాధ్యతను మంత్రి శ్రీధర్‌బాబు తీసుకుంటారు. ఆధారాలు, సంతకాలతో అసెంబ్లీలో చర్చకు వస్తా. కేసీఆర్ సిద్ధమా?ఒకరోజు గోదావరి జలాలు, రెండో రోజు కృష్ణా జలాలపై చర్చిద్దాం. గతంలో సంతకాలు చేసిన కాగితాలు అసెంబ్లీ ముందు ఉంచుతా' అని సీఎం అన్నారు.రైతునేస్తం సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. 2016లో బానకచర్లకు పునాది వేసింది కేసీఆరే అని.. రోజమ్మ రొయ్యల పులుసు తిని నీళ్లు అప్పగించింది ఎవరని సీఎం రేవంత్ ప్రశ్నించారు. ఎవరు తెలంగాణకు ద్రోహం చేశారో చర్చిద్దామంటూ సవాల్ విసిరారు. మా పాలన, మీ పాలనపై కేసీఆర్ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. కృష్ణానదిపై కేసీఆర్ ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని అన్నారు. గోదావరి బనకచర్ల విషయంలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. చంద్రబాబుతో ఉండేవాడిని అయితే.. అక్కడే ఉండేవాడినని అన్నారు. బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా అని ప్రశ్నించారు సీఎం రేవంత్. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనే దమ్ము కేసీఆర్ కు ఉందా అని అన్నారు. నీటి హక్కుల విషయంలో తెలంగాణకు మరణశాసనం రాసిందే కేసీఆర్ అని మండిపడ్డారు.

## కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఎవరి ఆదేశాలతో ఫోన్లు ట్యాపింగ్ చేశారని మల్కాజిగిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ముందు వాంగ్మూలం ఇచ్చిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'మా పార్టీ నాయకుల మధ్య జరిగిన సంభాషణను కూడా కాల్ డేటాలో చూపించారు. హుజూరాబాద్‌లో, 2023లో గజ్వేల్‌లో పోటీ చేసినప్పుడు దుర్మార్గమైన పద్ధతిలో నా ఫోన్ ట్యాప్ చేశారు. మునుగోడు ఉప ఎన్నిక వచ్చినప్పుడు మేం.. ఎవరితో మాట్లాడుతున్నాం, ఏం చేస్తున్నామనేది ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారు. ధైర్యంగా ఎదుర్కోలేని వారే ఇలాంటి అక్రమాలకు పాల్పడతారని మండిపడ్డారు. ప్రభాకర్‌రావు ఐపీఎస్ అధికారి కాదు. అయినా, ఎస్ఐబీ చీఫ్‌గా నియమించారు. విశ్రాంత అధికారిని అక్రమంగా నియమించారు. మార్గదర్శకాలను తుంగలో తొక్కారు. ఫోన్లు ట్యాప్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం. జడ్జిలు, మంత్రులు, పార్టీ ముఖ్యనేతల ఫోన్లు ట్యాప్ చేశారు. గతంలో ఇంటెలిజెన్స్ మొత్తం కేసీఆర్ వద్దే ఉండేది. కాళేశ్వరంపై కమిటీ నివేదికను ఇంకా బయటపెట్టలేదు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ కమిషన్ వేసి ఏడాదిన్నర కావొస్తుంది. భారాస, కాంగ్రెస్ లాలూచీపడకపోతే విచారణ నివేదికలు ఎందుకు భయటపెట్టడంలేదో సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో తన రెండు ఫోన్లు ట్యాప్ చేశారని సిట్ అధికారులు చెప్పారని భాజపా నేత ప్రేమేందర్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. రాజకీయ పార్టీ నేతలు, ఉద్యమకారులు, జర్నలిస్టులు, సినీ ప్రముఖుల ఫోన్ కాల్స్ వినడం దారుణమన్నారు. 'భాజపాను దెబ్బతీయడానికే ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడ్డారు. ఫోన్ ట్యాపింగ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరపాలి. బాధితులు వేల సంఖ్యలో ఉన్నారు. కానీ, కొద్ది మందిని మాత్రమే సాక్షులుగా పిలుస్తున్నారు. దేశ రక్షణ, భద్రత కోసం చేయాల్సిన ఫోన్ ట్యాపింగ్‌ను రాజకీయం కోసం వాడుకున్నారు. ఈ కేసులో అసలైన దోషులు తెలియాలంటే సీబీఐతో విచారణ చేయించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడే అవకాశం ఉంది.

## మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్ ఆరోపణలు

● రాహుల్‌ను చర్చలకు రావాలంటూ ఇసి లేఖ

**అక్షర వేదం/న్యూఢిల్లీ,జూన్ 24:** గత ఏడాది మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందంటూ లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ పదేపదే ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో దీనిపై చర్చించేందుకు రావాల్సిందిగా ఆయనను భారత ఎన్నికల కమిషన్ పిలిచింది. జూన్ 12న ఈ మేరకు రాహుల్‌కు ఈసీ లేఖ రాసిందని, ఆయన నివాసానికి లేఖ అందిందని విశ్వసనీయ వర్గాలు మంగళవారంనాడు తెలిపాయి. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, ఎన్నికల పక్రియ సమగ్రతపై




అనుమానాలు ఉన్నాయని రాహుల్ ఇటీవల ఆరోపించారు. ఎన్నికల వీడియో ఫుటేజ్, ఫోటోలను ఎన్నికల ఫలితం వెలువడిన 45 రోజుల తర్వాత ధ్వంసం చేయాలని రాష్ట్రాల ఎన్నికల అధికారులను ఈసీఐ ఆదేశించడం తమ అనుమానాలను మరింత బలపరుస్తోందని అన్నారు. అయితే ఈ ఆరోపణలను ఎన్నికల కమిషన్ తోసిపుచ్చింది.ఎన్నికల చట్టాల ప్రకారం ఎన్నికల సరళి రికార్డింగ్ తప్పనిసరి కాదని, పారదర్శకత కోసం ఓటింగ్ పక్రియను రికార్డు చేయిస్తున్నామని ఈసీ తెలిపింది. ఆ వీడియోలను, ఫోటోలను సోషల్ మీడియాలో కొందరు దుర్వినియోగం చేస్తుండటాన్ని గుర్తించామని, ఆ కారణంగానే 45 రోజుల్లోగా ఎలాంటి ఫిర్యాదు రాకపోతే ఫుటేజ్‌లు తొలగించాలని నిర్ణయించామని పేర్కొంది. కాగా, మహారాష్ట్ర ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, ఓట్ల దొంగతనం జరిగిందని రాహుల్ ఇటీవల ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల మధ్య కేవలం ఐదు నెలల్లో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ నియోజకవర్గంలో 8 శాతం ఓటర్లు పెరిగారని, కొన్ని బూత్‌లలో 20 నుంచి 50 శాతం ఓటర్లు పెరిగారని 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. వెర్గిడ్ అడ్రస్ లేని ఓటర్లు వేలల్లో ఉన్నట్టు మీడియాలో కథనాలు వచ్చాయన్నారు. ఇది ఓట్ల దొంగతనం కాదా? అని ప్రశ్నించారు. ఆ కారణంగానే తాము మెషీన్ రీడబుల్ డిజిటల్ ఓటర్ల జాబితాను, సీసీటీవీ ఫుటేజ్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నట్టు చెప్పారు.

## ప్రతిష్టాత్మకంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు

(మొదటి పేజీ తరువాయి)



లేకపోతే విజయవంతం కాదన్నారు. గత సంవత్సరం ఏమైనా పొరపాటు జరిగితే సమీక్షించుకుని మరిన్ని ఏర్పాట్లు చేయడానికి ఈ సమీక్ష ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేవాలయ ఏర్పాట్ల కోసం భాగస్వామ్యం అవుతున్న అందరికీ అభినందనలు తెలియజేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సికింద్రాబాద్ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు నిర్వహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జులై 13న ఉజ్జయిని మహంకాళి బోనాల నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రజలందరి సహకారంతో బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి కోరారు. రాజకీయాలకు అతీతంగా అమ్మవారి బోనాలు నిర్వహించుకోవాలన్నారు. గతేడాది ప్రభుత్వం తరఫున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా బోనాలు నిర్వహించామని గుర్తు చేశారు. బోనాల ఉత్సవాల నేపథ్యంలో అమ్మవారి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బోనాలతో వచ్చే మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ, ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులను సమాయత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఆలయం లోపల కేబుల్ వైర్‌లు కొత్తవి వేసి ఇబ్బందులు, ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. భారీ కెడింగ్ జాలి ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆతిథ్యం ఇవ్వడంలో హైదరాబాద్ నగర ప్రజలు ఎవరికీ తీసిపోరన్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు స్థానిక హైదరాబాద్ ప్రజలు వారి ఆతిథ్యం ఇవ్వాలన్నారు. ఒక్కో వారం ఒక్కో ఏరియాలో పండుగ జరుగుతుంది కాబట్టి ఆయా ప్రాంతాల్లో వాటర్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. అవసరమైతే రెండుసార్లు నీటిని ఇవ్వాలని ఆదేశించారు. హైదరాబాద్ మొత్తం ఒకేసారి పండుగ జరిగితే కొంత ఇబ్బంది ఉంటుందని.. కానీ ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉంటుందని, భద్రత విషయంలో పోలీసులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని.. ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. 3600 దేవాలయాలకు సంబంధించి సమీక్ష రాష్ట్ర స్థాయి అధికారులతో జరిగిందని తెలిపారు. గోల్కొండ, ఉజ్జయిని మహంకాళి, బల్కంపేట, లాల్ దర్వాజా ఇలా ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉత్సవాలు జరుగుతాయని.. జోగిని వాళ్ళకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు. తమకు బోనం ఎత్తుకునే వారే ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. బోనాల సమయంలో కాకుండా రద్దీ తక్కువ ఉన్న సమయంలో వీఐపీ వస్తే ఇబ్బందులు ఉండవన్నారు. ఉజ్జయిని మహంకాళి బోనాలు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉండాలని తెలిపారు. డెక్కన్ మానవ సేవ సమితి, ఇతర సంస్థలు ఇక్కడ చాలా సేవ కార్యక్రమాలు చేస్తున్నాయన్నారు. అందరూ వారి సహకారం అందించి ఉత్సవాల్లో భాగస్వామ్యం కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే తలసాని, జిల్లా కలెక్టర్ హరిచందన, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ పథకం కింద 42.16 లక్షల మంది రైతులకు భీమా అందించామని స్పష్టం చేశారు.రాష్ట్రంలో రూ.22వేల కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఒక్కో అసెంబ్లీ స్థానంలో 3వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. 'రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ. 10లక్షల వరకు వైద్య సదుపాయం అందిస్తు న్నాం. దీంతో 94లక్షల కుటుంబాలు లబ్ది పొందుతున్నాయి. రూ.6వేల కోట్ల విలువైన 189 కోట్లు ఉచిత బస్సు టికెట్లు ఇచ్చాం. మొదటి సంవత్సరం 58 పాఠశాలలు నిర్మించేందుకు 11,600 కోట్లు కేటాయించాంరాష్ట్రంలోని 3.10 కోట్ల మంది పేదలకు ఉగాది నుంచి సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. సన్న బియ్యం కోసం ప్రతి సంవత్సరం 13,525 కోట్లు ఖర్చు చేస్తుంది. రాష్ట్రంలోని సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. ఇందుకుగాను తాజా బ్జడెట్లో 23,373 కోట్లు కేటాయించాం.' అని భట్టి వ్యాఖ్యానించారు.

## విజయోత్సవాలు కాదు.. రైతులకు క్షమాపణ చెప్పాలి: హరీష్ రావు

(మొదటి పేజీ తరువాయి)

రైతులను మోసం చేయడమే అని పేర్కొన్నారు. చెప్పింది కొండంత, చేసింది గోరంత అని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో రైతులను మభ్య పెట్టావు అధికారంలోకి వచ్చాక నిండా ముంచావు.. రైతులకు ఏం చేశావని సంబరాలు చేస్తున్నావు అని సిఎం రేవంత్ రెడ్డిని అడిగారు.రెండు సీజన్ల రైతు భరోసా ఎగ్గొట్టినందుకా%ొ%కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వనందుకా..రైతు కూలీలందరికి ఆత్మీయ భరోసా అని ఇవ్వకుండా మోసం చేసినందుకా..రుణమాఫీ చారణ చేసి బారాణ మందిని మోసం చేసినందుకా..అన్ని పంటలకు బోనస్ అని, సన్నాలకే పరిమితం చేసినందుకా..1200 కోట్ల బోనస్ డబ్బులు చెల్లించినందుకా%ొ%ప్రీమియం చెల్లించక రైతు బీమా అమలు ప్రశ్నార్థకం చేస్తున్నందుకా..పంట బీమా అని చెప్పి ఉసురుమనిపించినందుకా%ొ%దేశానికి అన్నం పెట్టే రైతన్నలపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేసినందుకా..లగచర్ల, రాజోలి రైతుల చేతులకు బేడీలు వేసినందుకా%ొ%ఏడాదిన్నర పాలనలో ఒక్క చెరువు నింపకుండా, ఒక్క చెక్ డ్యాం కట్టకుండా, కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్ళు ఇవ్వనందుకా..ధాన్యం కొనుగోళ్ళు సక్రమంగా జరపనందుకా..జనుము, జీలుగు విత్తనాల ధరలు పెంచి, రైతులకు సకాలంలో అందించినందుకా.. వరంగల్ రైతు డిక్లరేషన్‌ను అటకెక్కించినందుకా%ొ%మీ దుర్మార్గ పాలనలో 511 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నందుకా.. అంటూ సిఎం రేవంత్‌రెడ్డికి ప్రశ్నల వర్షం కురిపించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు రైతుల బతుకులు సంక్షోభంలో కూరుకుపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పాలనలో ఎలాంటి ఆందోళన లేకుండా ఉన్న రైతన్న నేడు ప్రభుత్వ పథకాలు అందక పంట పొలాల్లోనే కుప్ప కూలుతున్నారని వాపోయారు. బిఆర్ఎస్‌ది రైతు సంక్షేమ ప్రభుత్వం అయితే, కాంగ్రెస్‌ది రైతు సంక్షోభ ప్రభుత్వం అని పేర్కొన్నారు



## మంథనిలో తాళం వేసిన ఇంటిలో దొంగల చొరబాటు

**అక్షర వేదం/మంథని:జూన్24:** మంథనిలోని దొంతుల వాడలో ఐరన్ హార్డ్వేర్ షాప్ యజమాని ఇల్లందుల వెంకన్న ఇంట్లో సోమవారం రాత్రి దొంగలు చొరబడి విలువైన దాదాపు కిలో వెండి రూ.ముప్పై వేల నగదుతో పాటు పలు విలువైన సామగ్రిని ఎత్తుకెళ్లినట్లు కుటుంబ సభ్యులు రోదిస్తూ తెలిపారు. సమాచారం అందుకున్న మంథని ఎస్ఐ డేగ రమేష్ తెల్లవారు జామున ప్రమాద స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మంథనిలో చుట్టుపక్క గ్రామాల్లో పోలీసుల పెట్రోలింగ్, పర్యవేక్షణ కరువైందని కొద్దిరోజుల క్రితం ధర్మారం గ్రామంలో ఒంటరిగా సహజీవనం చేసుకున్న మహిళపై గుర్తు తెలియని దుండగులు మెడలో ఉన్న గొలుసును ఎత్తుకెళ్లిన ఘటన మరు వక ముందే, ఇప్పుడు మళ్లీ ఈ సంఘటన పునరావృతం అయిం దని పోలీసుల తీరుపై స్థానిక ప్రజానీకం అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## ముఖ్యమంత్రి రైతులతో ముఖాముఖి కార్యక్రమం



**అక్షర వేదం/మహా ముత్తారం,జూన్ 24 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం లో భాగంగా ఈనెల 16 నుండి 24 తేదీ వరకు తొమ్మిది రోజుల లోపల 9,000 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేస్తానని చెప్పి మాట నిలబెట్టుకుని జమ చేయడం జరిగిందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకం మీద రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. మహాముత్తారం మండలానికి రైతు భరోసా పథకం కింద 11357 మంది రైతులకు మొత్తం 17,04,90,267 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ కావటం జరిగిందని మండల వ్యవసాయ అధికారి గడ్డం అనుష తెలిపారు. ఏఈవోలు శివకృష్ణ, ప్రవళిక, శశివర్ధన్ మరియు మండలానికి సంబంధించిన రైతులు పాల్గొన్నారు.

## మంథని మున్సిపల్‌లో నూతన కమీషనర్ నియామకం




**అక్షర వేదం/మంథని:జూన్24:** మంథని పురపాలక సంఘం నూతన కమీషనర్ గా సీహెచ్ వెంకన్న నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ శ్రీదేవి ఆదేశాలు జారీ చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ శాఖలో బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో భాగంగా వెంకన్న మంథని మున్సిపల్ గ్రేడ్ 3 కమీషనర్ గా నియమితులయ్యారు..

## రైతు వేదికలో రైతు నేస్తం విజయోత్సవాలు

**అక్షర వేదం/ధర్మారం:** పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం బొట్ల వనపర్తి గ్రామంలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు ముఖ్యమంత్రి రైతులతో వీడియో కాన్ఫిడెన్స్ ముఖాముఖి మాట్లాడడం రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది ఆయన మాట్లాడుతూ రైతుల ఆశీర్వాదం వల్లే చిన్న వయసులోనే సీఎం అయ్యానని ప్రజా ప్రభుత్వంలో తొలి ప్రాధా న్యత రైతులని అన్నారు ఆ తర్వాత మహిళలు ఉద్యమకా రులని రైతు నేస్తం కార్యక్రమంలో చెప్పారు ఎన్నికల సమయం లో చెప్పిన ట్టుగానే రెండు లక్షల రుణమాఫీ చేశామని రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 500 బోనస్ తొమ్మిది రోజుల్లోనే 9000 కోట్లు రైతు భరోసా రూపంలో రైతుల అకౌంట్లో వేసామని అన్నారు



# డిఎం కార్యాలయం 1500 మందితో ముట్టడిస్తాం

● యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు




**అక్షర వేదం/మహబూబాబాద్:** యుఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ స్వప్న అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రం నుండి నాలుగు కిలోమీటర్ల దూరం ప్రాంతంలో ఉన్న మోడల్ స్కూల్ విద్యార్థులకు రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యార్థులతో యుఎస్ఎఫ్ఐ నాయకులతో వీరబాబు ధర్నా నిర్వహించారు అనంతరం వీరబాబు మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు రావాలంటే బిక్కుబిక్కుమని గడుపుతున్న విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే ఆర్టీసీ బస్సు ని కేటాయించాలని వారు అన్నారు అనంతరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కు డి ఎం కు వినతి పత్రం అందజేశారు విద్యార్థులకు బస్సు లు కేటాయించకపోతే 1500 మంది యుఎస్ఎఫ్ఐ నాయకులతో డిఎం కార్యాలయం ముట్టడిస్తామని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో శ్రీధర్ జీవన్ క్రాంతి సంజయ్ పృథ్వి రవి యూఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కమిటీ నాయకులు స్వప్న లహరి కవిత జీవిత కుమారి స్రవంతి బిందు నర్మద తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

● జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్



**అక్షర వేదం/కాటారం, జూన్ 24:** మంగళవారం కాటారంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ 4వ రాష్ట్ర మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ప్రజా ఫ్రంట్ టీపీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ ఈనెల జూన్ 29,30, 2025 తేదీలలో వరంగల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాల్గవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ 2010 అక్టోబర్ 9న ప్రజాస్వామిక ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షతో ఏర్పడి గడిచిన 15 సవత్సరాలుగా ఆదివాసీలు, దళితులు, బడుగు బలహీన వర్గాలు, మహిళలు, మైనారిటీలు, విధ్యార్థులు, రైతులు, కార్మిక వర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రధాన ఎజెండగా ఏర్పరుచుకొని వాటి మౌలిక పరిస్కారం కోసం పంచేస్తున్నది. ఈ గడిచిన కాలం అంతటా ఎక్కడ రాజి పడకుండా టీపీఫ్ వ్యస్థాపకులు అమరులు ప్రజా యుద్ధ నౌక గద్దర్, ఆకుల భూమయ్య, పులి మామిడి మద్దిలేటి లాంటి ఆదర్శ నాయకులు నెలకొల్పిన విలువల పైన వారి ఆశయాలను కొంసాగించటం కోసం నిర్వీరామ కృషి చేస్తున్నది. పాలక పార్టీలు రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ప్రజల మౌలిక సమస్యలు పరిస్కారం చేస్తామని అధికారంలోకి వస్తున్నారు. ఒక్కసారి అధికారం చేతుల్లోకి వచ్చినాక వారి దోపిడీ స్వభావం బహిర్గతమౌతున్నది.ఈ రెండు నాల్కల ధోరణి పేద వర్గాల ప్రజలు ఆర్థం చేసుకొని సమస్యల పరిస్కారం కోసం పాలకులను ప్రశ్నిస్తే ప్రజలను సంఘ విద్రోహ శక్తులుగా, చిత్రీకరించి ఈ పోరాటలకు మద్దతుగా వున్నా టీపీఫ్ లాంటి సంఘాలను చట్టవ్యతిరేక సంస్థలుగా ప్రకటించి నిర్భందాన్ని కొనసాగిస్తున్నారు. రాజ్యాంగం పరిధిలో పరిస్కారం కావాల్సిన ప్రజల మౌలిక సమస్యలు ఎందుకు ఇంత కాలంగా పరిశ్కారానికి నోచుకోలేదో పాలకులు ఆలోచించుకోవాలి. సమాజంలో దోపిడీ, అణిచివేత వున్నంతవరకు ప్రజా ఉద్యమాలు, ఉద్యమకారులు ఉంటారని పాలకులు గుర్తించుకోవాలి.టీపీఫ్ లాంటి సంస్థలు నిరంతరం ప్రజల వైపు నిలబడి నిత్యం ప్రజలతో వుంటాయని, ఇలాంటి సంఘాలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, కార్మికులు, విద్యార్థులు అందరిచాలని పిలిపునిచ్చారు.ఈ నెల 29,30 తేదీలలో వరంగల్ పట్టణంలో జరుపు కోబోయే రాష్ట్ర 4వ మహా సభలను వియవంతం చేయుటకు అన్ని వర్గాల ప్రజలు హార్దిక, ఆర్థిక సహాయ సహకారాలు అంధిచి ముందుండాలని పిలుపునిచ్చారు.కరపత్రం ఆవిష్కరణలో పాల్గొన్న వారు తెలంగాణ జిల్లా ఉపాధ్యక్షురాలు కుడుమేత సరస్వతి. జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి. జిల్లా నాయకులు దారకొండ సూర్యశంకర్. అయిత బాపు. యువజన నాయకుడు అక్కల బాపు. తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్‌లను ఆక్రమిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 24:** మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో రోడ్లపై అడ్వటైజ్మెంట్ బోర్డ్స్, అరటిపండ్ల బండ్లు, కూ రగాయల వ్యాపారులు రోడ్డుపైకి వచ్చి ప్రజల రాకపోకలకు ఇబ్బం దులు చేస్తున్నందున కూరగాయల వ్యాపారం చేసుకునే వాళ్లను అర టిపండ్ల బండ్లను షాపుల ముందర బయటపెట్టినటువంటి సామాన్లు తీసివేసి లోపలికి జరపడం జరి గింది.కమిషనర్ మాట్లాడుతూ ఫు ట్ పాత్లను ఆక్రమించుకొని కూర గాయల వ్యాపారులు, అరటిపండ్ల బండ్లు, షాపుల ముందర షాపు యజమానులు బయట సామాను పెట్టి రోడ్లపైకి వచ్చి ప్రజలు రాకపో కులకు ఇబ్బంది చేస్తున్నందున కఠి న చర్యలు తప్పవని తెలిపినారు. షాప్ యజమానులు మున్సిపల్ కు సంబంధించిన ఫుట్ పాతులపై కొందరు షాప్ యజమానులు చిన్న వ్యాపారులకు షాపు ముందర స్థ లం వాడుకొనుటకు కిరాయి వసూ లు చేస్తున్నారని మా దృష్టికి వచ్చి నందున ఆ చిన్న వ్యాపారులు రో డ్డుపైకి వచ్చి ప్రజల రాకపోకలకు ఇ బ్బందులు చేస్తున్నందున వాటిని గుర్తించి షాపులను తొలగించడం జరుగుతుందని తెలిపారు.రోడ్లపై వ్యాపారం చేసుకునే అరటిపళ్ళ బండ్లు జ్యూస్ బండ్లు పానీ పూరి బండ్లు కూరగాయల వ్యాపారం చే సుకునే వ్యాపారులు రోడ్లపై పెట్టి ప్రజల రాకపోకలకు ఇబ్బంది చేసి నచో కఠిన చర్యలు తప్పవని తెలి పినారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,ముజీబ్,పు న్నంనాయక్, అశోక్ నరేష్, చంద్రశే ఖర్ ,ప్రశాంత్, మహిపాల్ ,హెడ్ కా నిస్టేబుల్ శంకర్రావు, పి సి రమేష్, పాల్గొన్నారు

# మనం దినపత్రిక జగిత్యాల జిల్లా కార్యాలయ్యాన్ని ప్రారంభించిన ఎడిటర్ రమేష్




**అక్షర వేదం/జగిత్యాల జూన్ 24:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో మనం దినపత్రిక జిల్లా కార్యాలయాన్ని మంగళవారం పత్రిక ఎడిటర్ ఉప్పరి రమేష్ రిబ్బన్ కట్ చేసి ఘనంగా జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా స్టాపర్ రవీందర్ రావు జిల్లా పాత్రికేయులతో కలిసి ఎడిటర్ రమేష్, నెట్వర్క్ ఇంచార్జ్ విజయ్ కుమార్ లను శాలువా, పూల బొకేతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎడిటర్ రమేష్ మాట్లాడుతూ జర్నలిజం వృత్తి కత్తి మీద సాము లాంటిదని, సమాజంలో ఉన్న అవినీతిని వెలికి తీసి దాని సమస్య పరిష్కరించే విధంగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని పిలుపునిచ్చారు. మనం దినపత్రిక వార్షికోత్సవం తెలంగాణ జిల్లాలోని మనం కుటుంబ సభ్యులందరం ఘనంగా నిర్వహించుకుందామని కోరారు. నెట్వర్క్ ఇంచార్జ్ విజయ్ కుమార్ మాట్లాడుతూ పాత్రికేయులు విలువలతో కూడిన జర్నలిజాన్ని కొనసాగించాలని సమాజాన్ని చైతన్య పరచి వార్తలను సేకరించి పాత్రికేయులతో పాటు యాజమాన్యానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ద్యావర సంజీవ రాజు, ఉపాధ్యక్షుడు రాగం రమేష్ సంయుక్త కార్యదర్శి పిప్పరి శ్రీనివాస్, తెలంగాణ శక్తి పత్రిక సంపాదకులు అనంతుల కాంతారావు, కోరుట్ల ఆర్సి ఇంచార్జ్ ఉరుమడ్ల శ్రీనివాస్, జగిత్యాల ఆర్సి ఇంచార్జ్ రేణిగుంట శ్రీనివాస్, మెట్పల్లి డివిజన్ ఇంచార్జ్ దాసం కిషన్, ధర్మపురి ఆర్సి ఇంచార్జ్ నరేష్, పాత్రికేయులు వెల్గటూర్ కుమార్, మల్లాపూర్ కుల్దీప్, ఇబ్రహీంపట్నం గంగాధర్, మేడిపల్లి జంగిలి గంగా నర్సయ్య , కోరుట్ల రూరల్ జాగిలం కరుణాకర్, మల్యాల నాగరాజు, కోడిమ్యాల మైపాల్, సంపత్, జగన్ మోహన్ రావు, ఎల్ చంద్రశేఖర్, దువాసి రమేష్, మున్సిపల్ మాజీ కోఆప్షన్ మెంబర్ వర్కాపురం శ్రీనివాస్, శ్రీనివాసరావు, ఎస్ శ్రీనివాస్ రావు, రాజేశ్వరరావు, సత్యం, మాణిక్యం గంగాధర్,వెంకటేష్ , శ్రీనివాస్ , మమత తదితరులున్నారు.

# రైతు పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం.!

● రైతుల అభ్యున్నతికి పాటుపడుతున్న రేవంత్ సర్కార్..!



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్24:** ప్రజా ప్రభుత్వం తెలంగాణలో కొలువై రైతుల పక్షపాతిగా నేడు 15 ఎకరాల వరకు రైతు భరోసా నిధులు తొమ్మిది వేల కోట్ల రూపాయలు విడుదల చేసి రైతుల మన్ననలు అందుకుంటున్నదని రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ బిసి సెల్ అధ్యక్షులు గట్ల రమేష్ అన్నారు. ఈ మేరకు గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రేవంత్ సర్కార్ భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజా ప్రభుత్వంగ చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. ప్రతి రైతుకు బోనస్ అందజేసిందని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిందని అన్నారు. రామగుండం నియోజకవర్గం లోని ప్రతి గ్రామం, మండలం, కార్పొరేషన్ పరిధిలో కూడా రైతు భరోసా సంబరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పండుగ వాతావరణం ఏర్పడిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిది లక్షల 25వేల కోట్ల రూపాయలు బకాయిలు పెట్టిన కూడా, ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక సంక్షేమ పథకాల్లో ఎక్కడ వెనుకంజ వేయకుండా ముందుకు సాగుతుందని అన్నారు. రామగుండం నియోజకవర్గంలో సుమారు 800 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు నడుస్తున్నాయని సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్సిఎల్, హెచ్ కె ఆర్ నుండి కూడా నిధులు సమీకరించి అభివృద్ధి ముందుకు పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ప్రజా పక్షపాతిగా నిలిచారని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పారపు శ్రీనివాస్, ముస్తఫా, అనుమ సత్యనారాయణ, ఆడేపు రవి, నజీముద్దీన్, దశరథం పాల్గొన్నారు.

# వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి..

● రామగుండంలో ప్రత్యేక ప్రణాళికతో

## సుమారు ఐదు లక్షల మొక్కలు నాటాలి: అడిషనల్ కలెక్టర్

**అక్షరవేదం/గోదావరిఖని: జూన్24:** వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయడానికి వార్డు అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన వార్డు అధికారుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రామగుండం నగర పాలక సంస్థకు ఈ ఏడాది వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా 4.80లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం నిర్దేశించారని అన్నారు. ఈ లక్ష్యం చేరుకోవడానికి మొక్కలు నాటడానికి అనువైన స్థలాలను ఆయా డివిజన్ లలో గుర్తించి నివేదిక ఇవ్వాలని అన్నారు. అవెన్యూ , బ్లాక్ ప్లాంటేషన్ కు అనుకూలంగా ఉండే స్థలాలు, మొక్కల వివరాల జాబితా ఇస్తే గుంతలు తీయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అలాగే ఆర్ పి ల సహకారంతో ఇంటింటి సర్వే నిర్వహించి అవసరమైన పండ్లు, పూల జాతిమొక్కలు జాబితా రూపొందించి నర్సరీ ల నుండి తెప్పించి అందజేయడం జరుగుతుందని అన్నారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. దోమల లావా పెరగకుండా ఉండడానికి ఇళ్ళల్లో ఎక్కువ కాలం నిలువ ఉన్న నీటిని పడ బోయాలని అన్నారు. నగర పాలక సంస్థ ద్వారా ఫాగింగ్, స్ప్రే, ఆయిల్ బాల్స్ వేయడం లాంటి చర్యలు క్రమం తప్పకుండా చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను చైతన్య పరిచి ఇంటి నిర్మాణం వేగంగా పూర్తి చేసుకునేలా చూడాలని అన్నారు . ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు పిఎంఎవై పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సంధర్భంగా వార్డు అధికారులకు వాటర్ బాటిల్, క్యాప్, బ్యాగ్ అందజేశారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పివి రామన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షాభాజ్, హనుమంత రావు నాయక్, ఎఇ తేజస్విని, ఆర్ఓ ఆంజనేయులు, సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం, కుమార స్వామి, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, వార్డు అధికారులు పాల్గొన్నారు.



# సిపిఐ నగర కార్యదర్శిగా కె కనకరాజ్ ..!





**అక్షరవేదం/గోదావరిఖని: జూన్24:** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) రామగుండం నగర కార్యదర్శిగా కే కనకరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం గోదావరిఖని భాస్కరరావు భవన్లో ఏర్పాటుచేసిన నగర కౌన్సిల్ సమావేశం అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ, కె కనకరాజ్ నగర కార్యదర్శి గా ఎన్నికైనట్లు ప్రకటించారు. కనకరాజ్ సిపిఐ లో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్నారు. 1982లో బాల సంఘంలో చేరారు. అనంతరం 1985నుండి ప్రజా నాట్యమండలి కళాకారునిగా గుర్తింపు పొందారు. 1986 నుండి 89వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏఐఎస్ఎఫ్ కౌన్సిల్ సభ్యునిగా, గోదావరిఖని పట్టణ అధ్యక్షునిగా పనిచేస్తూ గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పోరాటాలు నిర్వహించారు. గోదావరిఖని డిగ్రీ కళాశాలలో బీఎస్సీ సైన్స్ గ్రూపును ప్రవేశపెట్టాలని అనేక పోరాటాలు నిర్వహించిన ఫలితంగా కళాశాలలో సైన్స్ గ్రూపును ప్రవేశపెట్టారు. అదేవిధంగా అశోక్ నగర్ లోని గర్ల్స్ హై స్కూల్లో అదనపు తరగతి గదులు నిర్మించాలని అనేక ఆందోళన కార్యక్రమాలు చేయగా ప్రభుత్వం దిగివచ్చి 9గదుల నిర్మాణం చేపట్టింది. ఇది ఏఐఎస్ఎఫ్ సాధించిన ఫలితం. అలాగే 1992లో ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శిగా ఎన్నికై 2001 వరకు కొనసాగారు. ఆ సమయంలో యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఉద్యమాలు చేపట్టారు. 2001 నుండి 2004 వరకు సిపిఐ జవహర్ నగర్ శాఖ కార్యదర్శిగా పనిచేశారు. ఆ తర్వాత 2004లో సిపిఐ రామగుండం మండల కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అలాగే 2011 నుండి 2015 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా సిపిఐ కౌన్సిల్ సభ్యునిగా కొనసాగారు. ఆ తర్వాత 2015, 2021, 2022లో నగర కార్యదర్శిగా ఎన్నికై ఇప్పటివరకు కొనసాగారు. ప్రస్తుతం నగర కార్యదర్శిగా తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# కేంద్ర హెూం మంత్రి అమిత్ షా సభను విజయవవంతం చేద్దాం

- 40 సంవత్సరాల రైతుల చిరకాల కాంక్ష నెరవేరింది: డాక్టర్ రఘు



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 24:** జూన్ 29 ఆదివారం కేంద్ర హెూం మంత్రి అమిత్ షా సభ విజయవం తంపై బీజేపీ పార్టీ నాయకులు తో కోరుట్ల నియోజకవర్గంలో పలు గ్రా మాల్లో సన్నాహక సమావేశం నిర్వ హించినబిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు.డాక్టర్ రఘు మాట్లాడు తుఇందూరు జిల్లాకి పసుపు బోర్డు కేంద్రీయ కార్యాలయాన్ని ప్రకటించి ఈనెల 29వ తేదీన కేంద్రీయ కార్యాలయం ప్రారంభోత్సవానికి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వస్తున్నా రని 40 సంవత్సరాల రైతుల చిర కాల కాంక్షనీ నెరవేర్చిన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హెూంశా ఖా మంత్రి అమిత్ షా,ఇందూరు పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధ ర్మపురి కి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి కి ప్రత్యేక ధ న్యవాదాలుతెలిపారు.నియోజకవర్గ రైతులు ప్రజలు కార్యకర్తలు అ ధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమా న్ని విజయవంతం చేయగలరని జాతీయ పసుపు బోర్డు కేంద్ర కార్యాలయ ప్రారంభోత్సవానికి వేలా దిగా తరలివేల్దాం అని అన్నారు.

# రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం పరిధిలో ఆధునిక గోశాల నిర్మించండి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**అక్షర వేదం/వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం పరిధిలో ఆధునిక గోశాల నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో వారు ముఖ్యమంత్రిని కలిసి. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు వాకిటి శ్రీహరితో పాటు ఎమ్మెల్యేలు కలసి ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశారు.ఆధునిక గోశాల నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ వేములవాడ రూరల్ మండలం మర్రిపెల్లి గ్రామంలో 40 ఎకరాల స్థలం గుర్తించినట్టు ముఖ్యమంత్రి దృష్టికి విప్ తెచ్చారు.గోశాల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని, సరిపడ వైద్య సిబ్బందిని నియమించాలని ముఖ్యమంత్రిని కోరారు..

# ఇద్దరికీ చూపునిచ్చిన ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుడు..!

- విషాదంలో కూడా తండ్రి నేత్రాలను దానం చేసి కుటుంబం
- అభినందించిన సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్24:** అనారోగ్యంతో అకాల మరణం చెందిన ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుడు చిలుముల గట్టయ్య(45).. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించారు. తండ్రిని కోల్పోయిన దుఃఖంలో ఉన్న కొడుకు, ఇద్దరు బిడ్డలు .. తన తండ్రి చూపు సజీవంగా ఉండాలని నేత్రాలను దానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీలోని నర్రశాలపల్లికి చెందిన చిలుముల గట్టయ్య ఎన్టీపీసీ కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికుడుగా పని చేస్తున్నాడు. సోమవారం సాయంత్రం ఇంట్లో అపస్మారక స్థితిలో ఉన్న గట్టయ్యను, చికిత్స కోసం హుటాహుటిన గోదావరిఖని జీజీహెచ్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందాడని డాక్టర్లు చెప్పడంతో కుటుంబ సభ్యులు కన్నీటిపర్వంత మయ్యారు. గట్టయ్య నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ తోపాటు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధుల సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ 5వ డివిజన్ ఇంచార్జి ఈదునూరి రవి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. దీంతో స్పందించిన మృతుని భార్య లక్ష్మీ, కొడుకు నరసింహ రాజు, కూతురు, కోడలు సౌమ్య – అనిల్ కుమార్, కూతురు ఇందు ముందుకు వచ్చారు. దీంతో మంగళవారం ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో గట్టయ్య నేత్రాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. విషాదంలో కూడా తండ్రి నేత్రాలను దానం చేసి ఇద్దరికీ చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే ఎస్ వాసు, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి.మల్లికార్జున్ తదితరులు అభినందించారు. గట్టయ్య అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

# గాయత్రి బ్యాంకు నిర్భయ సేవింగ్ ఇన్సూరెన్స్ చెక్‌ను అందజేసిన ఎమ్మెల్యే సంజయ్



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 24:** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెట్ పల్లి గాయత్రి బ్యాంకు ఆధ్వ ర్యంలో గాయత్రి బ్యాంకు మెట్ ప ల్లి ఖాతాదారులు వెంపేట్ గ్రామా నికి చెందిన కల్లెడ నరసయ్య కొన్ని నెలల క్రితము ఆక్సిడెంట్ లో చని పోవడం జరిగింది.గాయత్రి బ్యాంకు ప్రతి ఖాతాదారులకు గాయత్రి నిర్భయ సేవింగ్ ఒక లక్ష రూపాయ ల ఇన్సూరెన్స్ సౌకర్యం ఉన్నది.కావున అతనికి సంబంధించిన ఇ న్సూరెన్స్ లక్ష రూపాయలునామిని అయినా భార్య కల్లెడ దేవమ్మ కు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చే బ్యాంకు ఇన్సూరెన్స్ చెక్కును ఇ వ్వడం జరిగింది.ఎమ్మెల్యే కల్వ కుంట్ల సంజయ్ మాట్లాడుతూ గా యత్రి బ్యాంకు నిర్భయ సేవింగ్ ఇ న్సూరెన్స్ ఉండడం ప్రతీ ఖాతాదారులకు ప్రమాదవశాత్తు జరిగే ప్ర మాదాలకు ఇది వర్తింపచేయడం చాలా మంచి పాలసీ కావున ఇటువంటి గాయత్రి బ్యాంకు సేవలు ప్ర తి ఒక్కరూ సద్వినియోగం చేసు కొని వినియోగించుకోగలరని అన్నారు.ఉచిత ఇన్సూరెన్స్ సౌక ర్యం కల్పించిన బ్యాంకు మేనేజర్ అధికారులను ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అభినందించారు.ఈ కా ర్యక్రమంలో బ్యాంకు మేనేజర్ కేశ శివకుమార్, ఫీల్డ్ ఆఫీసర్ మధు, అరుణ్ ,మాజీ ఎంపీపీ మారు సా యిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రామగుండంలో రాజ్ నీతి నడుస్తుందా...?

- చట్టాలంటే ఇక్కడి అధికారులకు గౌరవం లేదు.. • అభివృద్ధి పేరుతో కూల్చివేతలు, ఎమ్మెల్యే పేరుతో కట్టడాలు అధికారుల తీరును ప్రశ్నిస్తున్న ప్రజలు





**అక్షరవేదం/గోదావరిఖని: జూన్24:** గోదావరిఖనిలో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో న్యూ ఇండియా పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు అశోక వేముల మాట్లాడుతూ.. రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో గత రెండు సంవత్సరాలుగా ప్రజల ఆస్తులను అక్రమంగా కూల్చుతూ విధ్వంసాన్ని సృష్టిస్తుందని ఆరోపించారు. మున్సిపల్ కార్పొరేషన్, ప్రభుత్వం వెంటనే ప్రతి బాధితుడికి ఇల్లు/మడిగే నిర్మించి ఇవ్వాలని, లేనిచో 10 లక్షల రూపాయలు తక్షణ సహాయం కింద చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏడాదికి పైగా అభివృద్ధి పేరుతో కొంతమంది పాలక నాయకులు ఏమైనా మేము చూసుకుంటామని అధికారులను బెదిరిస్తూ ఇష్టానుసారంగా కూల్చివేతలు చేపట్టారని అన్నారు. అభివృద్ధి పేరుతో రామగుండం ఎమ్మెల్యే అండతో అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ వ్యాపారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఇదే అదనుగా మరి కొంతమంది నాయకులు కూల్చివేతలు చేసిన చోటనే మళ్లీ కట్టుకోవడానికి అనధికార అనుమతులు ఇస్తు అన్ని నేనే చుసుకుంటామని అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రజాస్వామ్యం చట్టాలకు విరుద్ధంగా రామగుండంలో రాజనీతి పాటిస్తామని ప్రమాణాలు చేసిన పాలకులు అవేమి పాటించకుండా ఓల్డ్ అశోక టాకీస్,ఊర్లో ఉన్న ఫ్లెక్సీ బోర్డు హోర్డింగ్స్, ఎన్టిపిసి లోని గ్రీన్ బెల్ట్ షాపులు, గాంధీ మార్కెట్లోని షాపులు, మల్కాపురంలోని ఎస్ టి పి ప్రాంతంలోని 150ఇండ్లను, తిలక్ నగర్ సెంటర్లోని షాపులను, కళ్యాణ్ నగర్ సెంటర్లోని షాపులను, రాజేష్ థియేటర్ దగ్గరలోని బిల్డింగ్ , బస్టాండ్ వద్ద షాపులను, సింగరేణి క్వార్టర్స్ ముందు ఉన్న షాపులను, చౌరస్తాలో నాలుగు వైపులా ఉన్న షాపులను, ఓల్డ్ అశోక దగ్గర మొబైల్ షాపులను, రోడ్డు వైడింగ్ పేరుతో ఊరంతా, కూల్చిన ప్రతి బాధితుడికి మడిగెలు ఇండ్లు వెంటనే కట్టించి ఇవ్వాలని, లేనిచో న్యూ ఇండియా పార్టీ ఆధ్వర్యంలో పలు ఆందోళనలకు శ్రీకారం చుడతామని బాధితులతో కలిసి మున్సిపల్ కార్పొరేషన్ ముట్టడించడానికి కూడా వెనుకాడమని హెచ్చరించారు.

# ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని



**అక్షర వేదం/మంథని:జూన్ 24:** నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ ఎన్ఎంఎస్ టెస్టుకు మంథని బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని గుడ్ల కీర్తన ఎంపిక కావడం జరిగింది.గత నవంబర్ లో దేశవ్యాప్తంగా జరిగిన పరీక్షా ఫలితాలు ఇటీవల విడుదల య్యాయి.మంథని మండలంలో ఒకే విద్యార్థి ఎంపిక కావడం విశేషం.కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభ గల పేద విద్యార్థులకు అందించే ఈ స్కాలర్ షిప్ ద్వారా ప్రతి సంవత్సరం పన్నెండు వేల రూపాయలు నాలుగు సంవత్సరాల పాటు అందుతాయి.భవిష్యత్తు చదువు దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఈ స్కాలర్షిప్ ను ప్రవేశపెట్టింది.ఈ స్కాలర్ షిప్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన కీర్తన ప్రియను,విద్యార్థిని తల్లిదండ్రులను,ఎంపికకు కృషిచేసిన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ను ప్రధానోపాధ్యాయురాలు సుమలత ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు..

# అక్రమ నిర్మాణం కూల్చివేత



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 24:** ఎన్ఫోర్స్మెంట్ టీమ్ లీడర్ మరియు తహసీల్దార్, మునిసిపల్ కమిషనర్ ల ఆదేశాల మేరకు పట్ట ణంలో ప్రభుత్వ నిభందనలకు వి రుద్ధంగా రోడ్డుపై నిర్మించిన నిర్మా ణమును ఎన్ఫోర్స్మెంట్ టీమ్ స భ్యులచే తొలగించడం జరిగినది. ఇందులో భాగంగా పట్టణంలోని 4 వ వార్డ్ లో రోడ్డును ఆక్రమించి ర్యాంప్ నిర్మాణం చేసినారని ఏ.వేణుగోపాల్ హైకోర్ట్ హైదరాబాద్ ని ఆశ్రయించగా అందుకు గాను ని బంధనల ప్రకారం తగు చర్యలు తీ సుకోవలసిందిగా హైకోర్ట్ ఉత్తర్వు లు జారీ చేసినందున ఉత్తర్వుల మేరకు మంగళవారం 4వ వార్డ్ లో డి.నరేందర్ గౌడ్ రోడ్ పై నిర్మించిన నిర్మాణంపై తగు చర్యలు తీసుకొని తొలగించడం జరిగినది.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అశోక్, టీ పి బీ వో లు రాజేష్,య మున,ఎన్ఫోర్స్ మెంట్ టీమ్ సభ్యులు రెవెన్యూ శాఖ,అగ్నిమాపక శా ఖ,పోలీస్ శాఖ, ఆర్ అండ్ బి శాఖ అధికారులు మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దాపూర్ క్యాంప్‌లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకై దరఖాస్తుల స్వీకరణ

**అక్షర వేదం/కోరుట్ల జూన్ 24:** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం లోని పెద్దాపూరాక్యాంప్‌లో 6వ,7వ, 8వ తరగతుల లో ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ సీట్లను భర్తీ చే యడానికి ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుంది.విభాగాల వారీగా ఖాళీలు మెరిట్ జాబితా ఆధారంగా భర్తీ చేయబడతాయి.అర్హులైన విద్యా ర్థులు తమ దరఖాస్తులను సమర్పించి ఈ అవకాశాన్ని విని యోగించుకోవచ్చు. పరీక్ష జులై 2 వ తేదీన ఉదయం 11:00 గంటల నుండి 12:00 గంటల వరకు, పరీక్ష స్థలం: TGRS & JC (Boys), పెద్దా పూర్ క్యాంప్.దరఖాస్తుల స్వీకరణ నేటి నుండి ప్రారంభమై జులై 1 వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది.

# ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే చెల్లింది

**అక్షర వేదం/కోరుట్ల జూన్ 24:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటను నిలబె ట్టుకుందని టి పిసిసి రాష్ట్ర నాయ కులు, మాజీ సర్పంచ్ కొమిరెడ్డి లిం గారెడ్డి అన్నారు.రాష్ట్ర ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి రైతులకు రైతు భరోసాను అందించి రైతులకు అండగా నిలిచారని ఈ ప్రభుత్వం రైతుల ప ట్ల నిరంతరం అన్ని విధాల కృషి చే స్తుందని అన్నారు. గత కొన్ని రోజు లకు రైతులకు రుణమాఫీని అం దించి తక్కువ కాలంలోనే రైతు భ రోసా అందించడం రైతుల పట్ల కాం గ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని తెలిసేలా చే స్తుందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారిని ఆదుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు



# నిరుపేదలకు న్యాయం చేయండి

## ● బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతా: శ్రీలత బద్రు నాయక్



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి,మేడిపల్లి జూన్ 24:** మేడిపల్లి బాపూజీ నగర్ లోని పేద ప్రజల నుండి అక్రమంగా గుంజుకున్న ఇంటి పట్టాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని బాధితులకు న్యాయం చేయాలని జాతీయ ఎస్టీ కమిషన్ మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు ఆదేశం..గత సంవత్సర కాలంగా మేడిపల్లిలోని బాపూజీ నగర్లో నిరుపేదలకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టాలు కొంతమంది భూకబ్జాదారులు , స్థానిక రాజకీయ నాయకులు కలిసి ముఠాగా ఏర్పడి ఇండ్ల పట్టాలను గుంజుకున్నారని తెలిసి శ్రీలత బద్రు నాయక్ బాధితుల తరపున పోరాటం బాధితులకు న్యాయం కోసం స్థానిక ఎమ్మార్వో, ఆర్ డి ఓ, మేడ్చల్ జిల్లా కలెక్టర్ నీ కలిసి ఫిర్యాదు చేసిన గాని పట్టించుకోకపోవడంతో ఢిల్లీలోని జాతీయ ఎస్టీ కమిషన్ దగ్గరికెళ్ళి బాధితుల తరపున ఫిర్యాదు చేయడం జరిగింది. దాంతో బాధితులకు న్యాయం చేస్తానని జాతీయ ఎస్టి కమిషన్ హామీ ఇవ్వడం జరిగింది దీనిలో భాగంగా మే 15వ తేదీన మేడ్చల్ జిల్లా కలెక్టర్ ని, రాచకొండ కమిషనర్ ని జాతీయ ఎస్టీ కమిషన్ ముందు హాజరు అయి వివరణ ఇవ్వాలని సమన్లు జారీ చేసింది దీంతో హైదరాబాదులోని దిల్ కుషా గెస్ట్ హౌస్ లో జరిగిన విచారణ లో జాతీయ ఎస్టి కమిషన్ ముందు మేడ్చల్ జిల్లా కలెక్టర్, పోలీస్ డిపార్ట్మెంట్ హాజరై తమ వివరణ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని కమిషన్ ముందు వివరణ ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా జాతీయ ఎస్టి కమిషన్ బాపూజీ నగర్ లో నీ ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టాలను కొంత మంది కబ్జాదారులు, రాజకీయ నాయకులు గుంజుకున్న విషయాన్ని తీవ్రంగా పరిగణించి మొత్తం 86 పట్టాలలో దాదాపు 75 పట్టాలను బండారి యాదగిరి, మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్ ముఠాగా ఏర్పడి అమాయక ప్రజలను బలవంతంగా గుంజుకోవడాన్ని, గెస్ట్ హౌస్ కట్టుకోవడం, ఎవరు రాకుండా CC కెమెరాలు అమర్చడం తీవ్రంగా పరిగణిస్తూ రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు వెంటనే నిరుపేదల నుండి గుంజుకున్న 75 పట్టాలను వెంటనే స్వాధీనం చేసుకుని బాధితులకు న్యాయం చేయాలని, బాధితులు ఫిర్యాదు చేస్తే పట్టించుకోని మేడిపల్లి ఎమ్మార్వో పై సమగ్ర విచారణ జరిపించి 30 రోజుల లోపు తీసుకున్న చర్యలను నివేదిక సమర్పించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్కు జాతీయ ఎస్టీ కమిషన్ ఆదేశాలు ఇవ్వడం జరిగిందిఅదేవిధంగా బాధితులకు రక్షణ కల్పించాలని రాచకొండ కమిషనర్ కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం నాడు బాధితులతో కలిసి శ్రీలత బద్రి నాయక్ తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తనను బాధితుల తరపున కొట్లాడకుండా ఉండడానికి భయ భ్రాంతులకు గురి చేశారని అయినప్పటికీ భయపడకపోవడంతో, అందరి ముందే నాపై దాడి ప్రయత్నం చేశారని దీంతో కూడా భయపడకపోవడంతో నేను ఢిల్లీ వెళ్లి జాతీయ ఎస్టీ కమిషన్కుఫిర్యాదు చేయడంతో ముఠా సభ్యుల కబ్జాలు బయటపడతాయని భయంతో పీర్జాదిగూడ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఉన్న నన్ను అకారణంగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావుని తప్పుదోవ పట్టించి ఎటువంటి నోటీసు లేకుండా వివరణ లేకుండా నన్ను మహిళ అధ్యక్షరాలు పదవి నుండి ఆకారణంగా తొలగించి మొన్ననే టిఆర్ఎస్ నుండి వచ్చిన, ఆంధ్రకు చెందిన మహిళకు మహిళా అధ్యక్షురాలు పదవి ఇప్పించి, నన్ను మానసిక వేధించే ప్రయత్నం చేశారు కానీ నేను భయపడలేదు! ప్రజల కోసమే రాజకీయాల్లో వచ్చాను రాజకీయ సమస్యలను ఎదురుకోవడానికి ప్రత్యర్థుల పన్నాగాన్ని, కుట్రలను ఎదుర్కోవడానికి అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ సిద్ధం ఉద్యమాల గడ్డతుంగతుర్తి బిడ్డగా, కాకతీయ నగర్ మహిళగా ముఠా సభ్యుల ఆగడాలను తరిమి కొడతానని, వారి ముఠా సభ్యుల దౌర్జన్యాలను, అక్రమాలను, వసూళ్లను అడ్డుకుంటున్నాననే భయంతో , రాజకీయంగా నా ఉన్నతిని తట్టుకోలేక మరోసారి నాపై దాడి చేసే అవకాశం కూడా ఉంది. అని అయినా భయపడను పార్టీ నీ ప్రభుత్వాన్ని బదనాం చేసే కార్యక్రమం చేస్తే కచ్చితంగా అడ్డుకొని కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బాధితులు ఆంగోత్ బద్రి, మూడు పద్మ, గుగులోతు వసంత, గూగులోత్ సౌందర్య, పత్తి భాయి మరియు బంజారా నాయకులు గూగులోత్ శ్రీనివాస నాయక్ పాల్గొన్నారు.

## టీపీసీసీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్‌గా కోటగిరి వెంకట స్వా మి



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 24:** టీపీసీసీ లీగల్,హ్యూమన్ రైట్స్ మరియు సమాచార హక్కు విభా గం కమిటి రాష్ట్ర జాయింట్ కన్వీనర్‌గా సీనియర్ కాంగ్రెస్ నాయ కులు,మాజీ మండల పరిషత్ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది కోటగిరి వెంకట స్వామి ని నియమి స్తూ ఉత్తర్వులు జారీ చేసి నియా మక పత్రాన్ని అందించిన కమిటీ చై ర్మన్ పొన్నం అశోక్ గౌడ్ కి ధన్యవా దములు ఇందుకు సహకరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కి, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డికి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి కరం,నిజామాబాద్ పార్ల మెంట్ లీగల్ సెల్ కోఆర్డినేటర్ గుం టి జగదీశ్వర్, జగిత్యాల జిల్లా లీగ ల్ సెల్ ఇంచార్జ్ సలీమ్ లకు ధన్య వాదాలు తెలియజేసిన కోటగిరి వెంకటస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 24:** పట్టణంలోని 25వ వార్డులో ఇం దిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ మధులత పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లింగం,పట్టణ ప్ర ధాన కార్యదర్శి 25వ వార్డు ఇన్చా ర్జి రాంప్రసాద్,మాజీ కౌన్సిలర్ మర్రి సహదేవ్, ఇందిరమ్మ కమిటీ మెం బర్ ఎండీ.ముదస్సార్ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఇరాన్‌పై అమెరికా దాడులను ఆపాలి శాంతిని నెలకొల్పాలి

### ● సిపిఎమ్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి రాజు

**అక్షరవేదం/సంగారెడ్డి జిల్లా జూన్ 24:** అమెరికన్ సామ్రాజ్యవాద యుద్ధోన్మాదం నశించాలి అంటూ సంగారెడ్డి జిల్లా సి పి ఎమ్ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సి పి ఎమ్ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి రాజు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా గజా ఇరాన్ దేశం పైన అమెరికా దాడులు నిర్వహిస్తుందని అన్నారు. ప్రధానమైన నగరాలపై యుద్ధం చేస్తూ సామాన్య ప్రజానీకాన్ని పొట్టనపెట్టుకుంటుందని అన్నారు.ఇరాన్ ఇరాక్ యుద్ధం విషయంలో అమెరికా జోక్యమేంటని ప్రశ్నించారు. ఇరాన్ నేతలను హతమారుస్తామంటూ అమెరికా అధ్యక్షుని ప్రకటన చేయడం దురదృష్టకరమని అన్నారు. ఇరాన్ పై దాడులు చేసేందుకు ఇజ్రాయిల్ తో చేతులు కలుపుతున్నారని అన్నారు. ఒక దేశ వ్యవహారాలలో తలదూర్చడం అమెరికాకు సరైనటువంటి పద్ధతి కాదని అన్నారు. యుద్ధం వస్తే మన దేశానికి వినియోగించుకునే 80% ఆయిల్ నిక్షేపాల ధరలు పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ఇరాన్, ఇరాక్ లో యుద్ధం ఆపాలని అన్నారు. శాంతి కావాలి .యుద్ధం వద్దు అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి రాజు,ఏరియా కమిటీ కార్యదర్శి బి నాగేశ్వరరావు, యాక రామచంద్రమూర్తి, సంతోష్, ఇతరులు పాల్గొన్నారు.

## పేరుకే పెద్ద ఆసుపత్రి...?

### ● కాలకృత్యాలు తీర్చుకునేందుకు నీళ్లు లేక అవస్థలు పడుతున్న పేషెంట్లు..!

### ● పరిస్థితి చక్కబడ్డాక ఆసుపత్రిలో చేరాలని సిబ్బంది సూచన కోస మెరుపు..





**అక్షరవేదం/గోదావరిఖని: జూన్24:** పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో పేషెంట్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చేరిన పేషెంట్లకు కనీసం కాలకృత్యాలు తీర్చుకునేందుకు నీటి సరఫరా లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని పాలకులు గొప్పలు చెబుతున్నారు కానీ ఆచరణలో మాత్రం పేరుకే పెద్ద ఆసుపత్రి అన్న చందంగా తయారైందని ప్రజలు వాపుతున్నారు. ఆసుపత్రిలో తీవ్ర సమస్యలు కొట్టు మిట్టాడుతున్నా పాలకులు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం లేదని పేషెంట్లు బాహాటంగానే విమర్శిస్తున్నారు. మంచినీటి సమస్యపై సిబ్బందిని బాధితులు ప్రశ్నిస్తే బోర్ రిపేర్ లో ఉంది సరి చేసేంత వరకు నీటి సరఫరా చేయరని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వాపోతున్నారు. పేషెంట్లను డిశ్చార్జ్ చేస్తూ... ఆసుపత్రికి ప్రతిరోజు వచ్చి వైద్యం చేయించుకోవాలని సిబ్బంది సూచించడం కోసమేరుపు..

## ఎమ్మెల్యే జిఎంఆర్‌ను కలిసిన నూతన మున్సిపల్ కమిషనర్లు

**అక్షరవేదం/సంగారెడ్డి జిల్లా జూన్ 24:** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గంలోని వివిధ మున్సిపాలిటీల్లో ఇటీవల జరిగిన బదిలీలలో తెల్లాపూర్, గుమ్మడిదల మున్సిపల్ నూతన కమిషనర్లుగా బదిలీపై వచ్చిన అజయ్ కుమార్ రెడ్డి, వెంకట రామయ్యలు మంగళవారం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపాలిటీల అభివృద్ధిలో కమిషనర్లది అత్యంత కీలక పాత్ర అని, ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, బాల్ రెడ్డి, సోమిరెడ్డి, మేఘా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట చౌరస్తాలో 62,63,47 డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం కార్యక్రమం

### ● సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం

**అక్షరవేదం/హనుమకొండ, జూన్ 24:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. మంగళవారం కాజీపేట చౌరస్తాలో 62, 63,47 డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 9 రోజులలో రూ. 9వేల కోట్లు రైతులకు అందించడం జరిగిందని, ఎన్నికలకు ఒక కోటి 49 లక్షల 39 వేల రూపాయలను 111 ఎకరాలకు రైతు భరోసా నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క రైతు ఆనందభాష్పాలతో సంబరాలు జరుపుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట చౌరస్తా లో 62, 63, 47 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ-సయ్యద్ రజాలి, డివిజన్ అధ్యక్షులు అస్గర్ హుస్సేన్, పసునూరి మనోహర్, తబ్బు మైసారపు సిరిల్ లారెన్స్, సిల్వర్ మల్లికార్జున్, పోగుల శీను, పోగుల రాకేష్, చోటు సజ్జు, మాచర్ల దయాకర్, గబ్బిడి ఎల్లేష్, దొంగల కుమార్, బొందేలు, కరుణాకర్, నర్సింగ్ రావు, అహ్మద్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## పరకాల-హుజూరాబాద్ రహదారిపై రోడ్డు ప్రమాదం

### - గుర్తు తెలియని వ్యక్తి మృతి



**అక్షరవేదం/హుజూరాబాద్,జూన్ 24:** పరకాల-హుజూరాబాద్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. జూన్ 20వ తేదీ రాత్రి కందుగుల గ్రామ శివారులోని సాయిరాం రైస్ మిల్లు సమీపంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, మృతి చెందిన వ్యక్తి వయసు సుమారు 35 సంవత్సరాలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. AP 13 S 7055 నంబర్ గల ఎరుపు రంగు హోండా ద్విచక్ర వాహనంపై అతను ప్రయాణించినట్లు గుర్తించారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని మిల్లు కార్మికులు 108 అంబులెన్స్ ద్వారా హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, జూన్ 23వ తేదీ రాత్రి చికిత్స పొందుతూ అతను మరణించాడు.మృతి చెందిన వ్యక్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. అతని గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (87126 70773) లేదా ఎస్సై యునెస్ అహ్మద్ అలీ (75699 19123) కోరారు.

## హుజూరాబాద్‌లో రైతు భరోసా సంబరాలు..

### - కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ

**అక్షరవేదం/హుజూరాబాద్,జూన్ 24:** తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలను "రైతు భరోసా" పథకం కింద కేటాయిం చడాన్ని స్వాగతిస్తూ, హుజూరాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు "రైతు భరోసా సంబరాలు"ను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో హుజూరాబాద్ పట్టణ, మండల కాంగ్రెస్‌కి చెందిన పలువురు ప్రముఖ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందిస్తూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యను వారు స్వాగతించారు. వ్యవసాయ రంగానికి ఇంత భారీ మొత్తంలో నిధులు కేటాయించడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సంబరాలలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ తమ సంఘీభావాన్ని తెలియజేస్తూ, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ఈ చేయూత పట్ల హర్షం వ్యక్తం చేశారు



# హమ్మయ్య యుద్ధం ముగిసింది !

ఇది యుద్ధాల కాలం. ఎవరు ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తారో తలియని కాలమిది. ఉక్రెయిన్ రష్యాల మధ్య మాత్రం యుద్ధం ఇంకా కొనసాగుతోంది. గత నాలుగైదేళ్లుగా పరస్పరం ఆయుధాలతో తలపడుతూనే ఉన్నారు. ఇజ్రాయిల్ పాలస్తీన మధ్య యుద్ధం నిరంతరంగా సాగుతూనే ఉంటుంది. ఈ క్రమంలో భారత్‌లో ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా భారత్ పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడి చేసింది. కానీ పాక్ ప్రతిగా ఇండియాపై దాడికి తెగించింది. దీంతో భారత్ ధీటుగా స్పందించి, పాక్ రెక్కలు విరిచింది. దీంతో దిక్కుతోచని పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. యుద్ధం ఆపాలన్న వినితపై మరోమాట లేకుండా భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. దీంతో జరగాల్సిన యుద్ధం ఆగిపోయింది. అయితే ఈ యుద్ధాన్ని తానే ఆపించానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు భంగపాటు తప్పలేదు. కాల్పుల విరమణలో ట్రంప్ పాత్ర లేదని ప్రదాని మోడీ తేల్చేశారు. ఇకపోతే ఇది ముగిసిన కొన్నాళ్లకే ఇజ్రాయిల్ ఇరాన్‌పై దాడి చేసింది. ఇరాన్ కూడా ప్రతిదాడులతో తెగబడింది. చివరకు అమెరికా కూడా రంగంలోకి దిగి ఇరాన్‌పై ప్రతాపం చూపింది. చివరకు పక్షం రోజులకు కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి. ఇక్కడా తానే యుద్ధాన్ని ఆపాలని కోరినట్లుగా ట్రంప్ ప్రకటించారు. మొత్తంగా పశ్చిమాసియాలో యద్ధభయం ముగిసింది. లేకుంటే చమురు ధరలపై విపరీత ప్రభావం పడేది. అలాగే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ఇది ప్రభవం చూపేది. ఆయుధ సంపత్తి కలిగిన దేశాలు తమ ఆయుధానలు పరీక్షించు కోవడానికి ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నాయి. రష్యా దాడులు మాత్రం ఆపడంలేదు. ఉక్రెయిన మాదేనంటూ రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటన చేశాడు. నిజానికి ఆయా దేశాల నేతల యుద్ధకాంక్షల వల్ల సామాన్యులు నలిగి పోతున్నారు. పూర్వం కూడా రాజులు ఇలాగే నిరంతరంగా యుద్ధాలతో కాలం గడిపేవారు. రాజ్యాలను కొల్లగొట్టేవారు. ఇప్పుడు మరో రూపంలో సామ్రాజ్యవాదం కొనసాగుతోంది. తమ పెత్తనాన్ని అంగీకరించడం లేదన్న ఏకైక కారణంతో ఉక్రెయిన్‌పై రష్యా దాడికి తెగించింది. ఇరాన్ అణ్వస్త్ర ప్రయోగాలు చేస్తోందన్న కారణంతో ఇజ్రాయిల్, అమెరికాలు దాడికి తెగించాయి. ఈ దాడలతో ఇరాన్‌కు జరగాల్సిన నష్టం జరిగింది. అయితే పెద్దన్న పాత్రను పదిలపర్చుకోవాలన్న అమెరికా ఈ తరహా దాడులను ప్రోత్సహించడం సరికాదు. ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధంలో, పరోక్షంగా అన్నీతానై ఇజ్రాయెల్‌తో కథనడిపించిన అమెరికా, ప్రత్యక్షంగా దిగాలా వద్దా అన్న నిర్ణయాన్ని ఓ రెండువారాల్లో తీసుకుంటానని ట్రంప్ ప్రకటించాడు. జి7 సదస్సు నుంచి అర్థాంతరంగా అమెరికా చేరుకున్నారు. వచ్చీ రాగానే పథక రచన చేసి గత ఆదివారం ఇరాన్‌పై బాంబుల వర్షం కురిపించారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో తనను తాను యుద్ధవ్యతిరేకిగా ప్రచారం చేసుకున్న ట్రంప్ స్వయంగా యుద్ధానికి సై అన్నాడు. అయితే ఇరాన్ దెబ్బతినడంతో ఇక లాభం లేదనుకుని యుద్ధాన్ని ముగిస్తున్నట్లుగా ప్రకటించారు. అమెరికా నిరంతర యుద్ధాల్లో మునిగితేలడంతో ప్రపంచంలో అశాంతి చెలరేగిందంటూ ఆరోపిస్తూ వచ్చిన ట్రంప్ , తాను అధికారంలోకి రాగానే అన్ని యుద్ధాలనీ ఆపేసి ప్రపంచానికి శాంతినిస్తానన్నాడు. ఆర్నెల్లకాలంలోనే ఆయన తన అసలు రంగును బయటపెట్టాడు. ఆదివారం తెల్లవారుజామున ఏడు బి2 స్పిరిట్ బాంబర్లు ఇరాన్‌లోకి ప్రవేశించి, మూడు అణుస్థావరాలమీద బంకర్ బస్టర్ బాంబులు కురిపించాయి. ఇజ్రాయెల్ చేద్దామనుకున్న పనిని తానే స్వయంగా పూర్తిచేశారు.



ఫర్డో, నతాంజ్ పాటు, శుద్ధిచేసిన యురేనియంను భారీ ఎత్తున నిల్వచేసిన ఇసఫహాన్ అణుకేంద్రాన్ని నాశనం చేయడానికి అదనంగా సబ్‌మెరైన్లనుంచి ప్రయోగించిన టామాహాక్ క్రూయిజ్‌మిసైళ్ళను ఉపయోగించారని వార్తలు వచ్చాయి. బీటూ బాంబర్లు, వందలాది యుద్ధవిమానాలు, సబ్‌మెరైన్లతో సహా సర్వశక్తులనూ వాడి అమెరికా జరిపిన ఈ దాడిలో ఇరాన్ అణుస్థావరాలు ధ్వంసమైపోయాయి. పూర్తిగా, సమూలంగా వాటిని తుడిచిపెట్టేసినట్టు ట్రంప్ ప్రకటించాడు. చివరకు ఫలితం తేలింది కనుక యుద్ధం ముగిస్తున్నట్లు ప్రకటించాడు. అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం ఎన్‌పిటీలో భాగస్వామి కాకుండా, భారీగా అణ్వాయుధాలు పోగేసుకున్న ఇజ్రాయెల్, ఆ ఒప్పందంమీద సంతకం చేసిన ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు పోగుబడివున్నాయన్న ఆరోపణతో, ఇరాన్‌ను నిరాయుధం చేయడమే తన లక్ష్యంగా ప్రకటించి జూన్ 13న ఈ యుద్ధంలోకి దిగింది. కదనరంగంలోకి అమెరికా ప్రత్యక్షప్రవేశంతో ఆ మూడు అణుకేంద్రాలను నాశనం చేయడమనే లక్ష్యం పరిపూర్ణమైంది. అందుకే వెంటనే యుద్ధం ఆగిపోవాలి. ప్రపంచం ఇక కంటినిండా నిద్రపోవచ్చునని ప్రకటించి యుద్ధ విరమణను ప్రకటించేశాడు. అణుస్థావరాల నాశనంతో ఇరాన్ కాళ్ళబేరానికి వస్తుందని ట్రంప్ నమ్ముతున్నారు. శాంతిచర్చలకు, ఒప్పందాలకు కాలం చెల్లిందని, ఇక ప్రతీకారమే మిగిలిందని ప్రకటించిన ఇరాన్ కూడా శాంతిని కోరుకుంటూ యుద్ధ విరమణకు ముందుకు రావడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఎందుకంటే ఇందులో ఎవరు పట్టుదలకు పోయినా మారణహోమం తప్పదు. ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ హెచ్చిరించినా ఆపని చేసే శక్తి లేదనే చెప్పాలి. దోహాలో ఉన్న అమెరికా స్థావరంపై దాడి చేసినా అది కూడా నామమాత్రమనే చెప్పుకోవాలి. ఇరాన్‌కు అత్యంత సమీపంలోనే అది గట్టిగాదెబ్బతీయగల దూరంలోనే అమెరికా స్థావరాలు అనేకం ఉన్నాయి. అయినా సాహసం చేయలేకపోయింది. హోర్ముజ్ జలసంధి మూతబడే ప్రమాదం ఉందంటూ వార్తలు రావడంతో స్టాక్‌మార్కెట్లు తలకిందులయ్యాయి. చమురుధరలు అమాంతంగా పెరిగాయి. ఎగబాకుతున్నాయి. ఇరాన్‌కు మాటసాయం చేస్తున్న దేశాలు ఆయుధాలతో ఆదుకుంటాయన్న నమ్మకం లేకుండా పోయింది. ఈ క్రమంలో ప్రపంచానికి ఇంధనాన్ని సమకూర్చే ఈ కీలకమైన ప్రాంతం యుద్ధజ్వాలల్లో కొనసాగడం సరికాదు. ఇదే ప్రపంచ దేశాలూ కోరుకున్నాయి. దీంతో ఎట్టకేలకు యుద్ధం ముగిసిందన్న ప్రకటన ప్రపంచ దేశాలకు ఊరటనిచ్చే అంశంగా చూడాలి.




## కాల్పు విరమణ ప్రకటనతో దిగొస్తున్న క్రూడాయిల్ ధరలు

● స్టాక్ మార్కెట్లలో సానుకూల పవనాలు

**న్యూఢిల్లీ,జూన్:** కాల్పు విరమణ ప్రకటనతో దిగొస్తున్న క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టాయి. స్టాక్ మార్కెట్లలో సానుకూల పవనాలు మొదలయ్యాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా కలవరపెట్టిన క్రూడాయిల్ ధరలు ఒక్కసారిగా దిగొచ్చాయి. ఇజ్రాయెల్– ఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంతో ముడిచమురు ధరలు 5 శాతం మేర తగ్గుముఖం పట్టాయి. ఈ ప్రకటన అనంతరం బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ 3.53 డాలర్లు లేదా 4.94 శాతం తగ్గుముఖం పట్టి 67.95 డాలర్లు వద్ద ట్రేడవుతోంది. యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ రకం కూడా 5 శాతం మేర క్షీణించి బ్యారెల్ 65 డాలర్ల వద్ద కొనసాగుతోంది. వారం కనిష్ఠానికి చేరాయి. ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధంలో ఇటీవల అమెరికా కూడా జత కలిసిన సంగతి తెలిసిందే. ఇరాన్ అణుస్థావరాలపై యూఎస్ దాడి చేసింది. దీంతో హర్మూజ్ సంధిని మూసివేత దిశగా ఇరాన్ అడుగులు వేసింది. ఇదే జరిగితే బ్యారెల్ చమురు ధర 80 డాలర్లు దాటుతుందని విశ్లేషకులు అంచనా వేశారు. దీనివల్ల ప్రధానంగా దిగుమతులపై ఆధారపడే మన దేశానికి ద్రవ్యలోటు పెరగడంతో పాటు ద్రవ్యోల్బణమూ పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ ట్రంప్ ప్రకటించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. మరోవైపు ఈ వార్తల నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు కూడా దూసుకెళ్తున్నాయి. మధ్యాహ్నం సమయానికి సెన్సెక్స్ 945 పాయింట్ల లాభంతో 82,842.37 వద్ద కొనసాగుతుండగా.. నిఫ్టీ సైతం 302 పాయింట్ల లాభంతో 25,274.55 వద్ద ట్రేడయ్యింది.

## ట్రంప్ ప్రకటనపై సానుకూలత



### - యుద్ధాన్ని ఆపేస్తున్నట్లు ఇరాన్ అంగీకారం

**టెహ్రాన్,జూన్:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు క్షణక్షణానికో మలుపు తిరుగుతున్నాయి. ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పందం జరిగినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించినప్పటికీ.. ఇంకా ఘర్షణలు కొనసాగాయి. ఈ క్రమంలోనే ఇరాన్ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం మొదలైనట్లు అధికారికంగా ప్రకటించింది. ఈమేరకు టెహ్రాన్ అధికారిక మీడియా వెల్లడించింది. అటు ట్రంప్ కూడా దీనిపై స్పందించారు. 'కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. దయచేసి దాన్ని ఉల్లంఘించొద్దు' అని అమెరికా అధ్యక్షుడు తన ట్రూత్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు ట్రంప్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆ పక్రియ ఎలా జరగనుందనే దాన్ని కూడా ఆయన అందులో వివరించారు.'ఇప్పటినుంచి దాదాపు ఆరు గంటల తర్వాత ఇరాన్–ఇజ్రాయెల్ పరస్పరం తుదివిడత దాడులు పూర్తి చేసుకొని కాల్పుల విరమణ ఒప్పందానికి వస్తాయి. తొలుత అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత ఇరాన్ కాల్పుల విరమణను మొదలు పెట్టాల్సిఉంటుంది. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటల నుంచి ఇజ్రాయెల్ కాల్పుల విరమణను మొదలుపెడుతుంది. అలా 12 గంటలు ముగిసిన తర్వాత 12 రోజుల యుద్ధానికి అధికారిక ముగింపు లభిస్తుంది. ఈ ఒప్పందం అమల్లో ఉన్న వేళ పరస్పరం శాంతియుతంగా, గౌరవ ప్రదంగా వ్యవహరించాలి' అని ట్రంప్ పేర్కొన్నారు. అన్నట్లుగానే ఇరాన్ తొలుత కాల్పుల విరమణను ప్రకటించింది. ఇక్కడి నుంచి 12 గంటల తర్వాత ఇజ్రాయెల్ కూడా దీన్ని పాటించాల్సి ఉంటుంది. అయితే, తాజా పరిణామాలపై ఇజ్రాయెల్ (ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. అయితే, కాల్పుల విరమణను ప్రకటించడానికి చివరి నిమిషం వరకు టెహ్రాన్ దాడులకు పాల్పడింది. పలు దఫాలుగా ఇజ్రాయెల్ పైకి క్షిపణులు ప్రయోగించింది. దీని కారణంగా బీర్‌షెబాలోని ఓ భవనం తీవ్రంగా దెబ్బతింది. ఈ ఘటనలో నలుగురు మృతిచెందగా.. పలువురు గాయపడినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. ఈ కాల్పుల విరమణ ఒప్పందం గురించి తొలుత ఇరాన్ చేసిన ప్రకటనలు గందరగోళానికి గురిచేశాయి. తాము ఎలాంటి ఒప్పందం చేసుకోలేదని, ఇజ్రాయెల్ దాడులు ఆపితేనే తామూ ఆపేస్తామని టెహ్రాన్ విదేశాంగ మంత్రి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కాసేపటికే.. టెల్‌అవీవ్‌పై టెహ్రాన్ సైనిక కార్యకలాపాలు ముగిశాయని అర్థం వచ్చేలా పేర్కొన్నారు. ఇజ్రాయెల్ దురాక్రమణకు వ్యతిరేకంగా తమ సాయుధ దళాలు చివరివరకు శక్తిమంతమైన పోరాటం కొనసాగించా యని చెబు తూ.. కాల్పుల విరమణకు సిద్ధమేనన్న సంకేతాలిచ్చారు.

## ఉత్తీర్ణత మెరుగు.. నైపుణ్యాల తరుగు

'విద్యా దదాతి వినయం, వినయాద్యాతి పాత్రతాంబీ పాత్రత్వాత్ ధనమాప్నోతి, ధనాత్ ధర్మం తతః సుఖం అంటే, విద్య వినయాన్ని ఇస్తుంది, వినయంతో వ్యక్తి పాత్రత (యోగ్యత) పొందుతాడు. పాత్రత వలన ధనం వస్తుందిబీ ధనంతో ధర్మం, ధర్మంతో చివరికి సుఖం లభిస్తుంది. ఇంతటి విశిష్టతను కలిగిన విద్య భగవంతుడు మనిషికి ప్రసాదించిన గొప్ప జ్ఞానసంపద. విద్య ఒక దేశ మానవ వనరుల నిర్మాణ సాధనం మాత్రమే కాదు, ఆ దేశ సంస్కృతి, సమాజ నిర్మాణం, ఆర్థిక అభివృద్ధికి ఆధారంగా నిలిచే మూలస్తంభం కూడా. విద్య విద్యార్థులను పట్టభద్రులుగా తయారుచేసే ప్రక్రియ మాత్రమే కాదు, శాస్త్ర జ్ఞానంతోపాటు విద్యార్థులను బాధ్యతగల పౌరులుగా, నైపుణ్యవంతులుగా తీర్చిదిద్ది పటిష్టమైన దేశనిర్మాణంలో కీలకపాత్రను పోషించే జ్ఞానభాండాగారం కూడా. విద్య పాఠ్యపుస్తకాల పఠనంతో ముగిసే అభ్యాసం మాత్రమే కాదు, ఆలోచనాశక్తిని వికసింపజేసి, జ్ఞానాన్ని ప్రసాదించి, సరైన జీవనమార్గాన్ని ఉపదేశించే గొప్ప మార్గదర్శి.భారతదేశానికి విద్యతో ఉన్న అనుబంధం చారిత్రికంగా, ఆధ్యాత్మికంగా, సామాజికంగా చాలా అపారమైనది. భారతీయ జ్ఞానసంపద ప్రాచీన కాలంలోనే ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచే స్థాయిలో విస్తరించి ఉండేది. అనాదిగా భారతదేశం జ్ఞానభూమి, విద్యాక్షేత్రంగా ప్రఖ్యాతి గాంచింది. 'సర్వేపి విద్యా సర్వత్ర గమ్యం' అనే తత్త్వంతో, విద్యను కేవలం ఉపాధి సాధనంగా కాక, జీవన మౌలికంగా భావించిన దేశం భారతదేశం. అయితే, కాలక్రమేణ పాలనా విధానాల మార్పులు, సామాజిక పరిణామాలు, ప్రపంచీకరణ వంటి ప్రభావాలతో భారతీయ విద్యా విధానం ఎన్నో రూపాంతరాలు చెందుతూ వస్తున్నది. భారతీయ విద్యా వ్యవస్థకు మూలం గురుకుల పద్ధతి. ఇందులో విద్యార్థి గురువుతో నివసిస్తూ విజ్ఞానం, నైపుణ్యం, వ్యక్తిత్వ వికాసం అనే మూడు మూలస్థంభాలపై విద్యను ఆచరణాత్మకంగా అభ్యసించేవాడు. వేదాలు, ఉపనిషత్తులు, అర్థశాస్త్రం, ఖగోళశాస్త్రం, వైద్యశాస్త్రం వంటి శాస్త్రాలు బోధించబడేవి. విద్యార్థులు క్రమశిక్షణ, ధ్యానం, సేవ, సత్యం వంటి విలువలతో విద్యను సమగ్రంగా అభ్యసించేవారు. ఇస్లామీయ పాలనలో మదర్సాలు ప్రధాన విద్యా కేంద్రాలుగా మారాయి. వీటిలో అరబిక్, ఫార్సీ భాషలతోపాటు ఇస్లామీయ ధర్మశాస్త్రాలు బోధించబడేవి. సాధారణ ప్రజలు



విద్యలో పాల్గొనే అవకాశం తగ్గింది. ఖగోళ శాస్త్రం, వైద్యం, సాహిత్యం, కళల అభివృద్ధి కొనసాగింది. 1835లో మకాలే ప్రవేశపెట్టిన విద్యా విధానం భారతీయ విద్యను ప్రగాఢంగా ప్రభావితంచేసింది. ఉద్యోగాలకే విద్యను లక్ష్యంగా చేస్తూ, పాఠశాలలు, కళాశాలల ద్వారా పరీక్షల ఆధారిత వ్యవస్థ రూపొందించబడినది. జ్ఞానాన్ని మార్కుల రూపంలో అంచనా వేసే ధోరణి మొదలైంది. భారతీయ భాషలు, సంప్రదాయ పాఠ్యాంశాలు మరుగున పడి, ఇంగ్లీష్ మాధ్యమం ప్రాధాన్యతను సంతరించుకున్నది. గురుకులాల స్థానాన్ని పాఠశాలలు, కళాశాలలు ఆక్రమించాయి.స్వాతంత్ర్యానంతరం విద్య అందరికీ సమానంగా అందించాలనే దృష్టితో జాతీయ విద్యా విధానాలు (ఎన్ఇపి) ప్రవేశపెట్టబడ్డాయి. ప్రాథమిక హక్కులపై దృష్టి, స్థానిక భాషల్లో బోధన, నైతిక విలువల ప్రాధాన్యం, సాంకేతిక వినియోగం, వెనకబడిన వర్గాల పిల్లలకు ప్రోత్సాహం వంటి అంశాలు ఇందులో ప్రతిఫలించాయి. నేటి విద్యా విధానం కాలంతోపాటు వేగంగా మార్పు చెందుతున్నా, ఆ మార్పు దిశలో ఎన్నో నిగూఢ లోపాలు కనబడుతున్నాయి. విద్యకు మూలమైన జ్ఞానం, నైపుణ్యం, వ్యక్తిత్వ వికాసాలకు ప్రాధాన్యత తగ్గి, మార్కులు, ర్యాంకులు, ఉద్యోగాలకే ప్రాధాన్యత పెరుగుతున్నది. విద్యార్థికి ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 10 గంటల వరకూ కొనసాగే ఒకే ఒక్క దినచర్యగా విద్య మారడంతో విద్యార్థులు మానసికంగా, శారీరికంగా తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు.విద్యార్థులు పాఠ్యాంశాన్ని 'ఎందుకు నేర్చుకోవాలి?' అన్న జిజ్ఞాస లేకుండా, కేవలం ఉత్తీర్ణత కోసం గుర్తుపెట్టుకోవాల్సిన అంశంగా మాత్రమే భావిస్తున్నందువల్ల సొంతంగా పరిశీలించటం, ఆలోచించటం, ఆచరించటం వంటి సామర్థ్యాలను క్రమంగా కోల్పోతున్నారు. ఉన్నత పాఠశాల నుండి ఇంటర్మీడియట్ వరకు బోధించే విద్యను విద్యార్థికి కీలకమైన దశగా చెప్పవచ్చు. ఎందుకంటే, ఈ దశలో నేర్చుకునే పాఠ్యాంశాల్లోని ప్రాథమిక భావాలు, సూత్రాలు, సిద్ధాంతాలు, భాషా వ్యాకరణం, వ్యక్తిత్వ వికాసం విద్యార్థి భవిష్యత్తు విద్యకు అత్యంత మూలాధారమైనవి.

# భారత బౌలర్ల ప్రదర్శనపైనే భారం








- రసవత్తరంగా భారత్, ఇంగ్లండ్ తొలి టెస్ట్
- ఇంగ్లండ్ ముందు 371 పరుగుల లక్ష్యం
- రెండో ఇన్నింగ్స్ లో భారత్ 364లకు ఆలౌట్
- కేఎల్ రాహుల్, రిషభ్ పంత్ సెంచరీలు

ఇంగ్లాండ్, భారత్ మధ్య జరుగుతున్న తొలి టెస్టులో నాలుగో రోజు ఆట ముగిసింది. రెండో ఇన్నింగ్స్‌లో 90/2తో నాలుగు రోజు ఆటను ప్రారంభించిన టీమ్‌ఇండియా 364 పరుగులకు ఆలౌటైంది. దీంతో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో (6 పరుగులు) కలుపుకొని మొత్తం 369 పరుగులను సాధించింది. ప్రత్యర్థికి టార్గెట్‌ను నిర్దేశించింది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌ను మొదలుపెట్టిన ఇంగ్లాండ్ ఆట ముగిసేసరికి 21/0 స్కోరుతో నిలిచింది. అయితే ఇంగ్లాండ్ విజయానికి ఇంకా 350 పరుగులు అవసరం. కానీ ఇంకో రోజు ఆట మిగిలి ఉండటంతో మ్యాచ్ ఫలితం తేలే అవకాశాలే ఎక్కువ. బౌలర్లు సమష్టిగా రాణించడంపైనే టీమ్‌ఇండియా విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. కేఎల్ రాహుల్ (137బీ 247 బంతుల్లో 18 ఫోర్లు), రిషభ్ పంత్ (118బీ 140 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్స్‌లు) సెంచరీలు బాదారు. దీంతో నాలుగో రోజు రెండో సెషన్ ముగిసేసరికి భారత్ 298/4తో నిలిచి భారీ స్కోరు చేసేలా కనిపించింది. కానీ, తొలి ఇన్నింగ్స్ మాదిరిగానే చివర్లలో వరుసగా వికెట్లు కోల్పోయింది. పలువురు ప్లేయర్లు నిరాశపరచడంతో 31 పరుగుల వ్యవధిలో ఆరు వికెట్లు చేజార్చుకుని తక్కువ స్కోరుకే ఆలౌటైంది. ఇంగ్లాండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్ 3, జోష్ టంగ్ 3, బషీర్ 2 క్రిస్ వోక్స్, బెన్ స్టోక్స్ ఒక్కో వికెట్ పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 471, ఇంగ్లాండ్ 465 పరుగులకు ఆలౌట్ అయ్యాయి. అంతకుముందు 90/2 ఓవర్ నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 364 పరుగులకే ఆలౌటైంది. కేఎల్ రాహుల్(247 బంతుల్లో 18 ఫోర్లతో 137), రిషభ్ పంత్(140 బంతుల్లో15 ఫోర్లు, 3 సిక్స్‌లతో 118) సెంచరీలతో రాణించినా.. మిడిలార్డర్, లోయరార్డర్ వైఫల్యం కొంపముంచింది. 31 పరుగుల వ్యవధిలోనే టీమిండియా చివరి 6 వికెట్లు కోల్పోయింది.

ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్(3/80), జోష్ టంగ్(3/72) మూడేసి వికెట్లు తీయగా.. షోయబ్ బషీర్(2/90) రెండు వికెట్లు పడగొట్టాడు. క్రిస్ వోక్స్, బెన్ స్టోక్స్ చెరో వికెట్ తీసారు. నాలుగో రోజు ఆట ఆరంభంలోనే టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. బ్రైడన్ కార్స్ బౌలింగ్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్(8) క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఓవర్‌నైట్ స్కోర్‌కు అతను రెండు పరుగులు మాత్రమే జోడించి వెనుదిరిగాడు. ఈ పరిస్థితుల్లో పంత్‌తో కలిసి రాహుల్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. కండిషన్స్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉండటంతో ఈ జోడీ ఓపికగా ఆడింది. ఈ క్రమంలో రాహుల్ 87 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దాంతో భారత్ 153/3 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో పంత్ దూకుడుగా ఆడగా.. రాహుల్ తనదైన శైలిలో బ్యాటింగ్ చేశాడు. 83 బంతుల్లో హాఫ్ సెంచరీ బాదిన పంత్ అనంతరం భారీ సిక్సర్లతు బాదాడు. మరోవైపు బషీర్ బౌలింగ్‌లో క్విక్ డబుల్ తీసి రాహుల్ 202 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరోవైపు సెంచరీకి చేరువైన పంత్.. మూడెంకల మార్క్ అందుకోవడానికి కాస్త సమయం తీసుకున్నాడు. షోయబ్ బషీర్ బౌలింగ్‌లో సింగిల్ తీసి సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఒంటి కన్ను సెలెబ్రేషన్స్‌తో అందర్నీ ఆశ్చర్య పరిచాడు. అనంతరం జోరూట్ వేసిన మరుసటి ఓవర్‌లో 4, 6, 4 బాదాడు. బషీర్ బౌలింగ్‌లో పంత్ (118) భారీ షాట్ ఆడబోయి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో నాలుగో వికెట్‌కు నమోదైన 195 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి కరుణ్ నాయర్ రాగా.. రాహుల్ తనదైన శైలిలో బ్యాటింగ్ చేశాడు. దాంతో ఇంగ్లండ్ 298/4 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. మూడో సెషన్ ఆరంభంలోనూ రాహుల్, కరుణ్ నాయర్ సాధికారికంగా బ్యాటింగ్ చేశారు. 46 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీని బ్రైడన్ కార్స్ విడదీసాడు. స్టన్నింగ్ డెలివరీతో రాహుల్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో భారత వికెట్ల పతనం మొదలైంది. ఆ వెంటనే కరుణ్ నాయర్.. క్రిస్ వోక్స్‌కు రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. జోష్ టంగ్ బౌలింగ్‌లో శార్దూల్ ఠాకూర్ చెత్త షాట్‌తో వికెట్ పారేసుకోగా.. సిరాజ్, బుమ్రా వరుసగా ఔటయ్యారు. జడేజా ఒంటరి పోరాటం చేసే ప్రయత్నం చేయగా.. మరో ఎండ్‌లో అతనికి సహకారం లభించలేదు. ప్రసిధ్ కృష్ణను ఔట్ చేసిన షోయబ్ బషీర్ భారత ఇన్నింగ్స్‌కు తెరదించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 471 పరుగులు చేసింది. అనంతరం ఇంగ్లండ్ 465 పరుగులు చేయడంతో భారత్‌కు 6 పరుగుల స్వల్ప ఆధిక్యం దక్కింది. బుమ్రాపైనే భారత విజయవకాశాలు ఆధారపడి ఉన్నాయి.



# అరంగేట్రంలోనే సెంచరీ బాదిన తిలక్ వర్మ

టీమిండియా యువ క్రికెటర్, తెలుగు తేజం తిలక్ వర్మ సెంచరీతో చెలరేగాడు. హాంప్‌షైర్ తరఫున కౌంటీ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన తిలక్ వర్మ.. ఎస్సెక్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లోనే శతకాన్ని అందుకున్నాడు. 239 బంతుల్లో మూడెంకల స్కోర్ అందుకొని కెరీర్‌లో ఆరో ఫస్ట్ క్లాస్ సెంచరీని ఖాతాలో వేసుకున్నాడు. సెంచరీ పూర్తయిన వెంటనే సిమన్ హార్మర్ బౌలింగ్‌లో సౌతాఫ్రికా మాజీ కెప్టెన్ డీన్ ఎల్గర్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అయితే ఈ మ్యాచ్‌లో తిలక్ వర్మ దూకుడుగా కాకుండా అసలు సిసలు టెస్ట్ బ్యాటింగ్ చేశాడు. చాలా ఓపికగా ఆడాడు. క్రీజులోకి వచ్చి రావడంతోనే హ్యాట్రిక్ బాల్ ఫేజ్ చేసిన తిలక్ వర్మ.. కండిషన్స్ గౌరవిస్తూ ఆచితూచి ఆడాడు. మూడో వికెట్‌కు 62 పరుగులు జోడించిన తిలక్ వర్మ.. నాలుగో వికెట్‌కు 68, ఐదో వికెట్‌కు 133 పరుగుల భాగస్వామ్యాన్ని అందించాడు. తిలక్ సూపర్ బ్యాటింగ్‌తో ఈ మ్యాచ్‌లో హాంప్‌షైర్ భారీ స్కోర్ స్కోర్ దిశగా సాగుతోంది. ఇప్పటికే 393 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఎస్సెక్స్ 296 పరుగులు చేసింది. భారత్ తరఫున ఇప్పటికే పరిమిత ఓవర్ల క్రికెట్ ఆడిన తిలక్ వర్మ.. టెస్ట్ ఫార్మాట్‌లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడు. భారత్ తరఫున 4 వన్డేలతో పాటు 25 టీ20లు ఆడిన తిలక్.. ఇప్పటి వరకు 18 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. టెస్ట్ క్రికెట్ తన ఫేవరేట్ ఫార్మాట్ అని తిలక్ వర్మ తెలిపాడు. సెంచరీ అనంతరం హాంప్‌షైర్ క్రికెట్ యూట్యూబ్ ఛానెల్‌తో మాట్లాడాడు. టెస్ట్ క్రికెట్‌లో అవకాశం కోసం ఎదురు చూస్తున్నానని తెలిపాడు. 'టీ20ల్లో మూడో ర్యాంక్ సాధించడంతో అందరూ నేను టీ20 స్పెషలిస్ట్ బ్యాటర్ అనుకుంటున్నారు. కానీ నేను మంచి టెస్ట్ బ్యాటర్‌ని. ఈ విషయాన్ని చాలా రోజులుగా చెబుతున్నా. శరీరానికి దగ్గరగా ఆడటం నాకు చాలా ఇష్టం. ఇలా ఆడటం సవాల్‌గా ఉంటుంది.'అని తిలక్ వర్మ తెలిపాడు. హాంప్‌షైర్ తరఫున అతను నాలుగు మ్యాచ్‌లు ఆడనున్నాడు.

# బుమ్రా కంటే షమీనే బెస్ట్ బౌలర్



టీమిండియా వెటరన్ బ్యాటర్ చతేశ్వర్ పుజారా

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తున్నాయి. ఇంగ్లండ్‌తో తొలి టెస్ట్‌లో బుమ్రా ఐదు వికెట్లతో సత్తా చాటాడు. మిగతా బౌలర్లంతా విఫలమైన ఫ్లాట్ వికెట్‌పై వైవిధ్యమైన బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఈ క్రమంలోనే బుమ్రా టీమిండియా కోహినూర్ అని ఒకరంటే.. వరల్డ్ బెస్ట్ పేసరని మరొకరు ప్రశంసించారు. భారత దిగ్గజ పేసర్ కపిల్ దేవ్ కంటే కూడా బుమ్రా అత్యుత్తమ పేసర్ అని కొనియాడారు. కానీ టీమిండియా వెటరన్ బ్యాటర్ చతేశ్వర్ పుజారా మాత్రం భిన్నమైన వ్యాఖ్యలు చేశాడు. బుమ్రాలో ప్రత్యేకమైన బౌలింగ్ నైపుణ్యం ఉన్నప్పటికీ.. సీమ్ పొజిషన్ విషయంలో మహమ్మద్ షమీనే అత్యుత్తమమని చెప్పాడు. షమీ సీమ్ పొజిషన్‌కు బుమ్రా దగ్గరకు కూడా రాలేదని తెలిపాడు. కానీ షమీ లేజీ బౌలరని, ఫిట్‌నెస్‌ను కాపాడుకోలేక జట్టుకు దూరమయ్యాడని అభిప్రాయపడ్డాడు. మహమ్మద్ షమీ 64 టెస్ట్ మ్యాచ్‌ల్లో 229 వికెట్లు పడగొట్టాడు. సీమ్ పొజిషన్‌తో పాటు రివర్స్ స్వింగ్‌ను షమీ అద్భుతంగా రాబడుతాడని చెప్పాడు. 'బుమ్రా ప్రతిభావంతుడు. ప్రత్యేకమైన బౌలర్. కానీ సీమ్ పొజిషన్ విజయానికి వస్తే.. భారత్‌లో షమీని అధిగమించే బౌలర్ లేడు. కానీ షమీ కాస్త లేజీ. ఫిట్‌నెస్‌పై అతను మరింత ఫోకస్ పెట్టాలి. ఇదే విషయాన్ని ఒకసారి నేను అతనికి చెప్పాను. మరింత వేగంగా బౌలింగ్ చేసేందుకు ఫిట్‌గా మారాలని సూచించాను. ఇప్పటికే తాను వేగంగా బౌలింగ్ చేస్తున్నానని సమాధానం చెప్పాడు. షమీ రివర్స్ స్వింగ్‌ను కూడా అద్భుతంగా రాబడుతాడు.' అని చతేశ్వర్ పుజారా చెప్పుకొచ్చాడు. 2023 వన్డే ప్రపంచకప్ తర్వాత గాయంతో జట్టుకు దూరమైన మహమ్మద్ షమీ 14 నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత భారత జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో షమీ.. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున దారుణంగా విఫలమయ్యాడు. టెస్ట్ మ్యాచ్‌లకు కావాల్సిన ఫిట్‌నెస్‌ను షమీ సాధించలేకపోయాడు. దాంతో ఇంగ్లండ్ పర్యటనకు షమీని బీసీసీఐ ఎంపిక చేయలేదు. జస్‌ప్రీత్ బుమ్రా, సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణాలు ఈ పర్యటనకు ఎంపికయ్యారు. కానీ బుమ్రాకు అండగా మరో ఎండ్‌లో రాణించలేకపోతున్నారు.

# రింకూ సింగ్ వివాహం వాయిదా!

భారత క్రికెటర్ రింకు సింగ్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ప్రియా సరోజ్‌ల పెళ్లి వాయిదా పడింది. మొదట వీరిద్దరూ నవంబర్‌లో పెళ్లి చేసుకోవాలని భావించారు. ఇటీవల ఎంగేజ్మెంట్ ఘనంగా జరిగింది. ఒక మీడియా నివేదిక ప్రకారం, నవంబర్ నెలలో రింకు సింగ్ బిజీ షెడ్యూల్ కారణంగా పెళ్లి తేదీని మార్చుతున్నారు. ఈ నెలలో లక్నోలో రింకు, ప్రియాల నిశ్చితార్థం జరిగింది, ఇక్కడ వారి రిసెప్షన్‌లో చాలా మంది ప్రముఖులు పాల్గొన్నారు. వీరిలో %ఖ్రూ% మాజీ సీఎం అఖిలేష్ యాదవ్, రాజ్యసభ ఎంపీగా ఉన్న జయా బచ్చన్ కూడా ఉన్నారు. ఇప్పుడు అమర్ ఉజాలాలో ప్రచురించబడిన ఒక నివేదిక ప్రకారం, నవంబర్‌లో రింకు సింగ్ బిజీ షెడ్యూల్ కారణంగా పెళ్లిని వాయిదా వేశారు. అమర్ ఉజాలా ప్రకారం, రింకు సింగ్- ప్రియా సరోజ్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, ఇప్పుడు పెళ్లి ఫిబ్రవరి 2026లో జరుగుతుందని, పెళ్లి కొత్త తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. మొదట అనుకున్న ప్రకారం నవంబర్ 19న వివాహ వేడుకల కోసం వారణాసిలోని తాజ్ హెూటల్‌ను కుటుంబం బుక్ చేసిందని పేర్కొంది. అయితే, రింకు నవంబర్ నెలలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. కనుక రెండు కుటుంబాలు పెళ్లి తేదీని మార్చవలసి వచ్చింది. తాజ్ హెూటల్‌ను ఇప్పుడు ఫిబ్రవరి కోసం మళ్లీ బుక్ చేశారని, అయితే తేదీ ఇంకా వెల్లడి కాలేదని కూడా తెలిసింది. జూన్ 8న రింకు సింగ్, ప్రియా సింగ్‌ల నిశ్చితార్థం ఘనంగా జరిగింది. నిశ్చితార్థం తర్వాత, రింకు ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ షేర్ చేస్తూ, తాను చాలా కాలంగా ఈ క్షణం కోసం ఎదురు చూస్తున్నానని చెప్పాడు. రింకు కొంతకాలం క్రితం %ఖ్రూ% 2025లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. మరోవైపు, ప్రియా సరోజ్ ఉత్తరప్రదేశ్‌లోని సమాజ్‌వాదీ పార్టీ సీటు నుండి మచిలీషహర్ నుండి ఎంపీగా ఉన్నారు. ప్రియా తండ్రి తుఫానీ సరోజ్ కూడా సమాజ్‌వాదీ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులలో ఒకరు.

# షమి, కృష్ణతో విధ్వంసమే..

- శుభ్‌మన్ గిల్ కీలక వ్యాఖ్యలు

ఐదో రోజు ఆటలో బుమ్రా బౌలింగ్‌లో బెన్ డకెట్ ఇచ్చిన క్యాచ్‌ను రిషభ్ పంత్ నేలపాలు చేశాడు. జాక్ క్రాలీ ఇచ్చిన కష్టతరమైన రిటర్న్ క్యాచ్‌ను బుమ్రా అందుకోలేకపోయాడు. అయితే ఐదో రోజు ఆట ఆరంభంలో తమ బౌలింగ్ స్పెల్‌ను ఉద్దేశించి శుభ్‌మన్ గిల్ అన్న మాటలు స్టంప్ మైక్‌లో రికార్డ్ అయ్యాయి. ఈ మాటలు నెట్టింట వైరల్‌గా మారాయి.' ఓవైపు మహమ్మద్.. మరోవైపు కృష్ణ.. ఇద్దరు కలిసి విధ్వంసం సృష్టిస్తారు'అని గిల్ హిందీలో అన్నాడు. ఆ సమయంలో ప్రసిధ్ కృష్ణ, సిరాజ్‌లు బౌలింగ్ చేస్తున్నారు. వారి స్పెల్‌ను ఉద్దేశించి గిల్ ఈ వ్యాఖ్యలు చేశాడు. కానీ గిల్ అన్నట్లుగా ఈ ఇద్దరూ ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయారు. రెండో ఇన్నింగ్స్‌లోనైనా భారత బౌలర్లు చెలరేగాలి. లేదంటే ఇంగ్లండ్ సునాయసంగా లక్ష్యాన్ని చేధిస్తోంది. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండటంతో బ్యాటర్లు స్వేచ్ఛగా ఆడుతున్నారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 471 పరుగులు చేసింది. అనంతరం ఇంగ్లండ్ 465 పరుగులు చేయడంతో భారత్‌కు 6 పరుగుల స్వల్ప ఆధిక్యం దక్కింది. రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా 364 పరుగులు చేయడంతో ఇంగ్లండ్ ముందు 371 పరుగుల లక్ష్యం నమోదైంది.



# చైతూ 25వ సినిమా..
# హిట్ కాంబో రిపీట్




అక్కినేని నాగ చైతన్య తన కెరీర్‌లో మైలురాయి సినిమాకు సిద్ధమవుతున్నారు. ఆయన 25వ చిత్రానికి సంబంధించిన వార్త ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తోంది. గతంలో నాగ చైతన్య, సమంత జంటగా 'మజిలీ' వంటి హిట్ చిత్రాన్ని అందించిన దర్శకుడు శివ నిర్వాణ ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. టాలీవుడ్‌లో అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటైన మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయని సమాచారం. నిర్మాణ సంస్థ ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్లే పనుల్లో నిమగ్నమై ఉందని, దర్శకుడు శివ నిర్వాణ ప్రస్తుతం సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ పనుల్లో బిజీగా ఉన్నారని తెలిసింది. 'మజిలీ' తర్వాత నాగ చైతన్య, శివ నిర్వాణ కలయికలో వస్తున్న సినిమా కావడంతో ప్రేక్షకుల్లో, ఇండస్ట్రీ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి.

ఈ చిత్రాన్ని హృద్యమైన, భావోద్వేగభరితమైన యాక్షన్ డ్రామాగా తీర్చిదిద్దనున్నారని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి, ఈ ఏడాది చివరి నాటికి సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభించాలని దర్శక నిర్మాతలు యోచిస్తున్నారు. నాగ చైతన్య కెరీర్‌లో 25వ సినిమా కావడం, విజయవంతమైన కాంబినేషన్ పునరావృతం అవుతుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. త్వరలోనే నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# ప్రేమలో మునిగితే, తికమక ఖాయం



గత కొన్నాళ్లుగా కోలీవుడ్ స్టార్ హీరో విజయ్, త్రిష కు సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో తెగ వినిపిస్తున్నాయి. విజయ్, త్రిష ఇద్దరూ రిలేషన్ లో ఉన్నారని పుకార్లు బాగా వస్తున్నాయి. ఆ పుకార్లకు తగ్గట్టుగానే త్రిష రీసెంట్ గా విజయ్ పుట్టినరోజున ఇద్దరూ కలిసి దిగిన ఓ స్పెషల్ ఫోటోను షేర్ చేస్తూ దానికి హగ్ ఎమోజీని జోడించి మరీ అతనికి విషెస్ తెలిపింది. అక్కడితో అయిపోలేదు. త్రిష షేర్ చేసిన ఆ ఫోటోకు ఆమె తల్లి కూడా లవ్ సింబల్స్ ను యాడ్ చేసి ఇన్‌స్టాలో స్టోరీ పెట్టింది. దీంతో త్రిష, విజయ్ మధ్య ప్రేమ నడుస్తుంని అందరూ ఫిక్సై పోయారు. గత కొన్నాళ్లుగా వీరిద్దరూ డేటింగ్ చేస్తున్నారని పలుమార్లు మీడియాలో వార్తలొచ్చినప్పటికీ ఈ విషయంపై వారిద్దరూ ఎప్పుడూ ఖండించకపోవడం గమనార్హం.అయితే ఈ రూమర్లపై ఇప్పుడు త్రిష ఇన్‌డైరెక్ట్ గా రెస్పాండ్ అయింది. ఇన్‌స్టాలో త్రిష ప్రేమపై ఓ ఓ స్టోరీ పెట్టగా ఇప్పుడు ఆ స్టోరీ హాట్ టాపిక్ గా మారింది. ప్రేమలో మునిగిపోతే, అది మిగిలిన అందరినీ తికమకకు గురిచేస్తుందని ఆ స్టోరీలో త్రిష పోస్ట్ చేసింది. త్రిష, విజయ్ ప్రేమలో ఉన్నారని వార్తలు ఎక్కువవుతున్న నేపథ్యంలోనే త్రిష ఈ స్టోరీ పెట్టిందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. అయితే త్రిష, విజయ్ లవ్ లో ఉన్నారనే వార్తలు ఇప్పుడు కొత్తగా పుట్టుకొచ్చినవి కాదు. ఎప్పట్నుంచో ఈ గాసిప్స్ వినిపిస్తూనే ఉన్నాయి. వీరిద్దరూ కలిసి ప్రయాణించడం, హీరోయిన్ కీర్తి సురేష్ పెళ్లికి గోవా వెళ్లడం కూడా ఆ వార్తలకు ఆజ్యం పోశాయి. త్రిష, విజయ్ కలిసి మొదటిసారిగా 2004లో గిల్లీ అనే సినిమాలో నటించగా, ఆ తర్వాత 2006లో ఆది అనే సినిమా చేశారు. రీసెంట్ గా లియో సినిమా చేయగా, గతేడాది విజయ్ నటించిన గోట్ సినిమాలో కూడా త్రిష స్పెషల్ సాంగ్ చేసింది. తన ఇన్నేళ్ల కెరీర్లో ఎప్పుడూ చేయని స్పెషల్ సాంగ్ కూడా త్రిష విజయ్ కోసమే చేసిందని వార్తలొచ్చిన సంగతి తెలిసిందే.

# వెంకీ 365 రోజులు.. 4 సినిమాలు



సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ ను ఖాతాలో వేసుకున్న విక్టరీ వెంకటేష్, రీసెంట్ గానే రానా నాయుడు వెబ్‌సిరీస్ సీజన్2తో ప్రేక్షకులను పలకరించాడు. మొదటి సీజన్ తో వెంకీ ఇమేజ్ కు జరిగిన డ్యామేజ్ ను దృష్టిలో పెట్టుకుని ఈ సీజన్ ను మరింత జాగ్రత్తగా తెరకెక్కించారు. రానా నాయుడు2 తో ఆడియన్స్ ను అలరించిన వెంకీ ఇప్పుడు యంగ్ హీరోలకు పోటీగా సినిమాలను లైన్ లో పెట్టాడు. ప్రస్తుతం వెంకీ చేతిలో ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా నాలుగు క్రేజీ ప్రాజెక్టులున్నాయి. అయితే వెంకీ చేతిలో ఉన్న ఈ నాలుగు సినిమాలు సంవత్సరం కాలంలో రానుండటం విశేషం. వాటిలో ముందుగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి చేస్తున్న మెగా157 రానుంది. 2026 సంక్రాంతికి రిలీజ్ కానున్న ఈ సినిమాలో వెంకటేష్ క్యామియో చేయనున్నాడని తెలిసిందే. ఈ మూవీ కోసం వెంకీ ఏకంగా మూడు నుంచి నాలుగు వారాల కాల్షీట్స్ కూడా ఇచ్చాడని సమాచారం.మెగా157 తర్వాత అందరూ ఎంతగానో వెయిట్ చేస్తున్న త్రివిక్రమ్- వెంకటేష్ కలయికలో రూపొందే సినిమా రిలీజ్ కానుంది. త్వరలో షూటింగ్ మొదలుకానున్న ఈ సినిమా 2026 సమ్మర్ లో రిలీజ్ కానున్నట్టు తెలుస్తోంది. గతంలో వెంకటేష్ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి సినిమాలకు రైటర్ గా వర్క్ చేసిన త్రివిక్రమ్, డైరెక్టర్ గా మారాక వెంకీతో కలిసి ఒక్క సినిమా కూడా చేయలేదని అందరూ భావించగా, ఇన్నాళ్లకి వీరిద్దరి కాంబినేషన్ లో సినిమా రానుండటంతో ఈ మూవీపై అందరికీ మంచి అంచనాలు ఏర్పడ్డాయి. దీంతో పాటూ వెంకటేష్ దృశ్యం ఫ్రాంచైజ్ లో భాగంగా రానున్న దృశ్యం3ను కూడా నెక్ట్స్ ఇయర్ లోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాడని తెలుస్తోంది. దృశ్యం, దృశ్యం2 ఒరిజినల్ వెర్షన్ మలయాళంలో తెరకెక్కగా, ఆ సినిమాలను వెంకీ తెలుగులో రీమేక్ చేశాడు. ఇప్పుడు మలయాళంలో దృశ్యం3 తెరకెక్కుతుంది. అదే సినిమాను వెంకీ తెలుగులో చేయనుండగా, దృశ్యం3 నెక్ట్స్ ఇయర్ అక్టోబర్ లో రిలీజయ్యే అవకాశముంది.


# దీపిక, మృణాల్, జాన్వీ ఒకే ఫ్రేమ్ లోనా?

ఐకాన్ స్టార్- అట్లీ సినిమాలో హీరోయిన్లు ఫైనల్ అయ్యారా? ముగ్గురు భామల ఎంపిక ప్రక్రియ పూర్త యిందా? అంటే అవుననే లీకులందుతున్నాయి. బన్నీ 22వ చిత్రం ముంబైలో అధికారికంగా ప్రారంభ మైన సంగతి తెలిసిందే. రెగ్యులర్ షూటింగ్ మొదలైందా? లేదా? అన్నది ఇంకా ఎలాంటి సమాచారం లేదు. అలాగే సిని మాలో హీరోయిన్లు ఎవరు ఎంపికయ్యారు? అన్నది కూడా రివీల్ చేయలేదు. అధికారి కంగా దీపికా పదు కొణే ఎంట్రీ ఒక్కటే ఖరారైంది.

మరో ఇద్దరు నాయికలకు కథలో అవకాశం ఉండటంతో ఛాలా మంది భామల పేర్లే తెరపైకి వస్తున్నాయి. జాన్వీ కపూర్, శ్రద్ధా కపూర్, మృణాల్ ఠాకూర్, అనన్య పాండే ఇలా కొంత మంది పేర్లు తెరపైకి వచ్చాయి. కానీ తాజా సమాచారం ఏంటంటే? మరో ఇద్దరు నాయిల్ని కూడా మేకర్స్ ఖరారు చేసినట్లు తెలిసింది. మృణాల్ ఠాకూర్ ని సెకెండ్ లీడ్ కి, థర్డ్ లీడ్ లో జాన్వీ కపూర్ ని ఎంపిక చేసినట్లు వినిపిస్తుంది.

అట్లీ ఇద్దరిపై టెస్ట్ షూట్ నిర్వహించి ఎంపిక చేసాడుట. ఇదే నిజమైతే తెరంతా అందాల జాతరే. దీపిక, మృణాల్, జాన్వీ కపూర్ ఒకే ఫ్రేమ్ లో కనిపిస్తే ఆ రచ్చ ఎలా ఉంటుందో ఊహకే అందదు. ఇంత వరకూ ఈ త్రయం కలిసి నటించింది లేదు. వీళ్లిద్దరికంటే దీపిక సీనియర్. స్టార్ డమ్ పరంగానూ తిరుగులేని నాయిక. కానీ పెర్ఫార్మెన్స్ లో మాత్రం మృణాల్ కి పోటీ కాదు. నటిగా మృణాల్ కే ఎక్కువ మార్కులు పడతాయి.

జాన్వీ కపూర్ తో పోలికి చేసినా? అదే పరిస్థితి. అందుకే మృణాల్ ని సెకెండ్ లీడ్ లో పెట్టినట్లు తెలు స్తోంది. కానీ క్రేజ్ పరంగా చూస్తే జాన్వీ కపూర్ కంటే ఓ మెట్టు కిందనే ఉంటుంది మృణాల్. మరి ఈ సినిమాలో ఈ ముగ్గుర్నీ అట్లీ ఎలా బ్యాలెన్స్ చేస్తాడు? అన్నది చూడాలి. హీరోయిన్లను అందంగా చూపిం చడంలో అట్లీ ఎక్స్ పర్ట్ కాదు. హీరోయిన్ల పాత్రలకు స్కోప్ పర్వాలేదు. మరీ పాటలకే పరిమితం చేయడం.



# కీలక సన్నివేశాల చిత్రీకరణలో..



మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్ రాబోతుంది. ఈ చిత్రంలో నయనతార కథానాయికగా నటిస్తోంది. కాగా ఇటీవలే ముస్సోరీలో రెండవ షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్న ఈ చిత్రం మూడవ షెడ్యూల్ ను సోమవారం హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ షెడ్యూల్‌లో చిరు,- నయనతారలపై కీలక సన్నివేశాలను షూట్ చేస్తారట. ఈ చిత్రంలో కేథరీన్, మాస్టర్ రేవంత్, ఇతరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం 2026 సంక్రాంతి పండుగ సందర్భంగా విడుదల కానుంది. కాగా ఈ సినిమా గురించి మెగాస్టార్ ఆ మధ్య మాట్లాడుతూ.. ఈ సినిమా పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రమని ఈ మూవీ కథ తనకు నచ్చిందని చెప్పారు. అన్నట్టు, అనిల్ రావిపూడి చెప్పిన సీన్స్ గురించి కూడా మెగాస్టార్ చెబుతూ.. "సినిమాలో ఆయా సన్నివేశాల గురించి అనిల్ రావిపూడి నాకు చెబుతుంటే కడుపుబ్బా నవ్వుకున్నాను. ఈ సినిమా కచ్చితంగా అభిమానులకు నచ్చుతుంది"అని అన్నారు. ఇక సాహు గారపాటి, సుస్మిత (చిరంజీవి కుమార్తె) సంయుక్తంగా ఈ సినిమాని నిర్మిస్తున్నారు.

# అమ్మ ఆరోగ్యం చాలా బాగుంది

### అంజనాదేవి ఆరోగ్యంపై వదంతులు..

### వదంతులను ఖండించిన తనయుడు నాగబాబు



మెగాస్టార్ చిరంజీవి మాతృమూర్తి అంజనాదేవి ఆరోగ్యంపై మంగళవారం ఉదయం నుంచి కొన్ని వదంతులు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి. ఆమె అనారోగ్యానికి గురయ్యారని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్యాబినెట్ మీటింగ్ మధ్యలోనే వెళ్లిపోయారని వార్తలు రావడంతో అభిమానులు, శ్రేయోభిలాషులలో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో, ప్రముఖ నటుడు, నిర్మాత నాగబాబు ఈ అంశంపై స్పందించారు. తన తల్లి అనారోగ్యంపై జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు.

మంగళవారం ఉదయం కొందరు సామాజిక మాధ్యమం యూజర్లు అంజనాదేవి ఆరోగ్యం బాగోలేదని, ఆమె ఆసుపత్రిలో చేరారని తప్పుడు ప్రచారం చేశారు. 'చిరంజీవి తల్లికి అస్వస్థత', 'చిరంజీవి తల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు' అంటూ ప్రచారం జరిగింది. దీంతో నాగబాబు స్పందించారు.

"మా అమ్మ అంజనాదేవి గారి ఆరోగ్యం చాలా బాగుంది. ఆమె అనారోగ్యంతో ఉన్నారంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు. దయచేసి ఇలాంటి నిరాధారమైన వదంతులను నమ్మవద్దు" అని నాగబాబు తన పోస్టులో పేర్కొన్నారు. ఆరోగ్యం విషయంలో నిర్ధారించుకోకుండా వార్తలు ప్రచారం చేయవద్దని పలువురు నెటిజన్లు కూడా కామెంట్లు చేస్తున్నారు.